నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం | సెప్టెంబర్ 12, 2023 | www.navatelangana.com

గిరిజన సదస్సుకు తరలిన నాయకులు

నవ తెలంగాణ- మిడ్జిల్

జడ్చర్ల పట్టణంలో నిర్వహిస్తున్న బి.ఆర్.ఎస్ గిరిజన సదస్సుకు మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాల తండాల నుండి గిరిజనులు భారీగా తరలి వెళ్లారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ ఎస్ జెండా ఊపి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి శశిరేఖ బాలు, బీఆర్ఎస్ ఎస్టీ, సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్ మాట్లాడుతూ, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గిరిజనులు ప్రతి తాండ నుంచి భారీగా తరలివచ్చారని తెలిపారు. మిడ్జిల్ మండల పరిధిలోని వివిధ తండాల గ్రామ పంచాయతీ ల నుండి దాదాపుగా 450 మంది గిరిజన ప్రజాప్రతినిధుల హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద గుండ్ల తండా సర్పంచ్ మంజుల భాస్కర్, దోనూర్ ఎంపీటీసీ వసంత రమేష్ నాయక్ ఈదుల బాయ్ తండా సర్పంచ్ భాస్కర్,లింబ్యా తండా సర్పంచ్ మేఘన,బిఆర్ఎస్ మండల నాయకులు,కృష్ణ నాయక్ దుధ్య నాయక్,మత్రు నాయక్, శ్రీను నాయక్,విజయ్ నాయక్,శితరం నాయక్,బొట్టు లక్ష్మణ్ నాయక్,వస్య నాయక్,కృష్ణ నాయక్, నాను నాయక్ దస్రు నాయక్,రాందాస్ నాయక్, శ్రీను నాయక్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదిరులు బయలుదేరారు.

బస్సులో వృద్ధురాలు మృతి



నవతెలంగాణ- బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం 11 గంటలకు , రాజాపూర్ బస్టాండ్ సమీపం జాతీయ రహదారి బెంగళూరు హైవే పై వనపర్తి డిపోకి చెందిన ఆర్‌టిసి బస్సు లో ప్రయాణిస్తున్న వృద్ధురాలు హార్ట్‌అటాక్‌తో (85) . 11 గంటల సమయంలో మృతి చెందినట్లు ప్రయాణికులు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సింది. రాజాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్టు తెలిపారు.

అద్దె భవనంలో.. ప్రభుత్వ కార్యాలయాలు

- ఒకే హాల్లో విధులు నిర్వహణ.
- ఒకే రూములో ఎంపీపీ, జడ్పీటీసీ

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కొత్త జిల్లాలు కొత్త మండలాలు ఏర్పాటు చేశారు జాతీయ రహదారిపై ఉన్న రాజాపూర్ మండలం.నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి



నవతెలంగాణ -బాలానగర్

రాజాపూర్ మండలంలో గ్రామపంచాయతీ భవనాలు అద్దె భవనాల్లోనే కార్యకలాపాలు నడుస్తున్నాయి మొక్కుబడిగా సర్పంచులు బీసీ కమిటీ హాల్లో విధులు నిర్వహిస్తున్న నారు. రాజాపూర్ మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి గతంలో తహసిల్దార్ కార్యాలయానికి అద్దె చెల్లించకపోవడంతో విద్యుత్ తొలగిస్తూ ఇంటి యజమాని అద్దె చెల్లించడం లేదని ఖాళీ చేయాలని ఒత్తిడి చేశారు. ప్రభుత్వ పాఠశాల వైద్య ఆసుపత్రి ప్రభుత్వం భవనాలు ఉన్నాయి మిగతా కార్యాలయాన్ని అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి పంచాయతీలకు వస్తే గిరిజన తండాలలో ఎస్సీ కమిటీ హాల్ లోనే గ్రామపంచాయతీ కార్యాలయాలు కొనసాగుతున్నాయి ప్రస్తుతం గతంలో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాలు కూలడానికి సిద్ధంగా ఉన్న తాత్కాలికంగా మూసి ఎస్టీ, బీసీ కమిటీ హాల్ లోనే విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీలకు ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రభుత్వ ఇంజనీరింగ్ ఇన్స్టుమెంట్ ప్రకారం పంచాయతీ భవనాలు నిర్మించడానికి ఒక్కొక్క గ్రామపంచాయతీకి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరుచేశారు. కొన్ని గ్రామాలలో నిధులు సరిపోకపోవడంతో అర్ధాంతంగా ఆగిపోయిన పంచాయతీ భవనాలు పెద్దరే వెళ్ల. అగ్రహారం పొట్లపల్లి .రంగారెడ్డి గూడా ఇలా పలు పంచాయతీ భవనాలు నిధులు లేకపోవడంతో అర్ధాంతంగా ఆగిపోయాయి రాజాపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం రిసోర్స్ భవనంలో కొనసాగుతుంది మొత్తం ఒకటే హాలులో ఎంపీడీవో సిబ్బంది ఒకటే హాల్లో విధులు నిర్వహిస్తున్నారు. మండల సర్వసభ్య సమావేశం పక్కనే ఉన్న ఇరుకు గదిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం కొనసాగుతుంది.

ఎంపీపీకి,జడ్పీటీసీకి ఒకే గది

రాజాపూర్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలకు సుశీల జిల్లా పరిషత్ సభ్యుడు మోహన్ నాయక్ ఇరువురికి ఒకే రూమ్ కేటాయిస్తూ కుర్చీలు ఏర్పాటు చేశారు.ఏనాడు సమావేశం జరిగిన పాపాన పోలేదు కనీసం ఎంపీపీ, జడ్పీటీసీ చాంబర్ అని కూడా బోర్డు లేదు. ఇది ఎవరి నిర్లక్ష్యం అధికారుల నిర్లక్ష్యమా ఎవరి నిర్లక్ష్యమని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ

ప్రజలకు అధికార బీఆర్ఎస్ 10 రోజులక్రితం అభ్యర్థులను ప్రకటించడంతో గెలుపు గుర్రాల అన్వేషణలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ లోకి రావడంతో పాలమూరులో మరింత పట్టుదొరికినట్టయ్యింది. ఇటివలే మరణించిన మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ ఠాగూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు

కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి !

అధికార బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా గెలుపు గుర్రాల అన్వేషణలో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. మాజీ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ ,బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జిలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. కీలక వ్యక్తులు పార్టీలో చేరడంతో పాలమూరులో మరింత పట్టుదొరికినట్టయ్యింది. మహబూబ్నగర్ జిల్లా లోని టిడిపిలో కీలకంగా పని చేసి ఇటివలే మరణించిన మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని గత కొన్ని రోజులుగా మీడియాలో ప్రచారం అయింది. ఈ మేరకు ఆమె కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరిపి సోమవారం హైదరాబాదులో కాంగ్రెస్‌లో చేరారు. ఆమె కాంగ్రెస్‌లో చేరితే పార్టీలో చేరిన తర్వాత పార్టీ బలోపేతం ఖాయమని ఆ పార్టీ శ్రేణులు లెక్కలు వేసుకుంటున్నాయి. దయాకర్ రెడ్డి, ఆయన సతీమణి సీతా దయాకర్ రెడ్డి సుదీర్ఘకాలంపాటు టీడీపీలో ఉన్నారు. సీతా దయాకర్ రెడ్డి కూడా భర్తకు తోడుగా రాజకీయాల్లో కొనసాగారు. ఆమె 2002లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆ తర్వాత 2009లో దేవరకద్ర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన తరువాత కూడా ఇద్దరూ టీడీపీలో కొంతకాలం కొనసాగారు. అయితే గతేడాది టీడీపీకి ఇద్దరూ రాజీనామా చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే టీడీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఏ పార్టీలోనూ చేరకుండా ఉన్నారు. అనంతరం అనారోగ్యంతో కొత్తకోట దయాకర్ రెడ్డి కన్నుమూసిన విషయం తెలిసిందే. తాజాగా సీతమ్మ కాంగ్రెస్లో చేరడంతో మక్తల్ దేవరకద్ర నియోజకవర్గం లో కాంగ్రెస్‌కు మంచి ఊపు వచ్చే అవకాశాలున్నాయి.

కరాటేలో కింగ్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

- 10 పతకాలు సాధించిన క్లబ్ విద్యార్థులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన నేషనల్ లెవల్ కరాటే చాంపియన్షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఆయా విభాగాల్లో నలుగురు విద్యార్థులు బంగారు, ఒక రజత పతకం, 5 మంది విద్యార్థులు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. సాయి ప్రణీత్ (బ్రౌన్ బెల్ట్), ఎండి, సాబేర్ పాషా (బ్లూబెల్టు), మహ్మద్ సూఫియాన్ (బ్లూబెల్టు), మహ్మద్ అవేజ్ (ఎల్లోబెల్టు) ప్రథమ స్థానం, ఎండి. అవేజ్ (గ్రీన్ బెల్టు) ద్వితీయ స్థానం, తాహిద్ అహ్మద్ (ఆరెంజ్ బెల్టు), మహ్మద్ ఫర్హాన్ అలీ (బ్లూబెల్టు), మహ్మద్ అమాన్ అలీ (గ్రీన్ బెల్ట్), మెహ విష్ ఖాన్ (ఆరెంజ్ బెల్టు), సాయిశ్రీధర్ (వైట్ బెల్ట్) తృతీయ స్థానంలో నిలిచి పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో జహంగీర్ పాషా ఖాద్రీ అభినందించారు. వీరు గత కొన్నేళ్ల నుంచి కింగ్ షోటోకాన్ క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ల నుంచి కరాటే శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులతోపాటు మాస్టర్ జహంగీర్ పాష ఖాద్రిని కింగ్ షోటోకాన్ చీఫ్ ప్యాట్రన్ మంత్రి శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ లక్ష్మణ్, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య అధ్యక్షులు అబ్దుల్ రహెమాన్, కార్యదర్శి ఎం. జకీ, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫిక్ పటేల్, ఉపాధ్యక్షులు బాలు మహేందర్ నాయక్, అహ్మద్ అలీ, మహ్మద్ షేక్ ఉమర్, కోశాధికారి తిరుపతయ్య అభినందించారు. జాతీయస్థాయిలో పతకాలు సాధించడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు అకాంక్షించారు.

ఘనంగా పోచమ్మ బండ్లు బోనాలు



నవ తెలంగాణ- మిడ్జిల్

మండలంలోని వాడియాల గ్రామంలో పోచమ్మ బండ్లు బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తలపైన బోనాలను ఎత్తుకొని బొడ్రాయి పోచమ్మ చుట్టూ తిరుగుతూ ప్రదర్శనలు చేశారు. కాడెద్దుల తోటి రైతులు బండ్లు అమ్మవారి చుట్టూ తిరిగి ప్రదక్షిణలు చేశారు . సందర్భంగా సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినంక ప్రతి గ్రామంలో కులమతాలకతీతంగా రాజకీయలకతీతంగా అన్ని పండుగలు ప్రజలు రైతులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రైతులు కూడా ఎంతో సంతోషంగా పండుగల నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు వెంకటేష్ గౌడ్, సుధాకర్ మడిగే యాదమ్మ, ఉప సర్పంచ్ రఘు , యాదయ్య ,ఉమ్మడి మండల జేఏసీ కన్వీనర్ విజయ్ కుమార్, గ్రామస్తులు రైతులు, బిర్లా మల్లయ్య, బొర రవి, రవికుమార్ ముదిరాజ్, పాండురంగారావు, నామిని శంకర్ భీమయ్య, సుకుమారు, వెంకటయ్య, గడ్డల శేఖర్, మంగలి నరసింహ మైనార్టీ నాయకులు మాసం బాబా నసీరు, పుర్రు నరసింహ, ఆనగళ్ల బిక్షపతి, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షునిగా మామిడి గుట్ట శంకర్ నాయక్

నవ తెలంగాణ- బాలానగర్.

బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం సోమవారం బాలానగర్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఆది రమణారెడ్డి పదవి కాలం నుండి వైదొలిగి నూతన అధ్యక్షునిగా మామిడి కూడా శంకర్ నాయక్ బాధ్యతలు అప్పగించారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ కమిటీలు మండల కమిటీలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.ఆయన వెంట టీపీసీసీ సంయుక్త కార్యదర్శి దత్తాత్రేయ, గుండేటి సర్పంచ్ నరసింహారెడ్డి,లింగారం నరసింహారెడ్డి ,గోపాల్ నాయక్ ,వెంకట్ నాయక్ భాస్కర్ నాయక్ ఉన్నారు .



సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- ఎస్టీ కమిటీ హాల్‌ను పారంభం



నవతెలంగాణ - బాలానగర్

గిరిజన జాతి అభివృద్ధి, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం, బాలానగర్ మండల పరిధిలోనిపెద్దాయపల్లి జాతీయ రహదారి ప్రక్కన పెద్దపల్లి చౌరస్తా వద్ద రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బంజారా భవన్ కు శంకుస్థాపన చేశారు. 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గిరిజన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. అంతేకాక ప్రధాన రహదారి నుండి వనమోనిగడ్డ రోడ్డు వరకు రెండు కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీటి రోడ్డుకు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధిలో భాగంగా వారికి ఆత్మగౌరవాన్ని కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాదులో 50 కోట్ల రూపాయలతో కొమరం భీమ్ ఆదివాసి భవనం నిర్మించామన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 56 నియోజకవర్గాలలో ఒక్కోటి 2 కోట్ల రూపాయల వ్యయంతో 100 కోట్ల రూపాయలతో గిరిజన భవన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. తండాలలో సరైన మౌలిక వసతులు లేనందున 4000 కోట్ల రూపాయలతో అన్ని తాండాలకు ఆదివాసి బీటీ రోడ్లను మంజూరు చేశామన్నారు. ఇది చరిత్రలో గొప్ప విషయం అని అన్నారు. అందరితో సమానంగా గిరిజనులకు సమాజంలో గుర్తింపు ఇచ్చేందుకు రాష్ట్రంలోని 3146 గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించడం జరిగిందన్నారు. 600 కోట్ల రూపాయలతో వాటికి సొంత భవనాలను మంజూరు చేసిన ఘనత తమదన్నారు. తెలంగాణ రాకముందు 91 గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, తెలంగాణ వచ్చిన తర్వాత మరో 98 నిర్మాణం చేపట్టామని తెలిపారు.గురుకుల పాఠశాలల నిర్మాణానికి 275 కోట్ల రూపాయలు మంజూరు చేశామని,గిరిజనుల రిజర్వేషన్లను నందమూరి తారక రామారావు హయాంలో నాలుగు శాతం ఉన్నదని నేడు6 నుండి 10 శాతం పెంచామని, గిరిజనుల పట్ల, గిరిజన జాతి పట కేసీఆర్ కున్న ప్రేమ గొప్పదని ఆమె కొనియాడారు . 2006 నుండి గిరిజనులకు 3 లక్షల ఎకరాలు ఇస్తే తాము పోడుపట్టాల కింద నాలుగు లక్షల ఎకరాలను పంపిణీ చేసి గిరిజనులను యాజమానులుగా చేయడం జరిగిందని తెలిపారు. బాలానగర్ మండలలో చేపట్టిన రోడ్లు, గిరిజన భవన్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలు గిరిజనుల గురించి పట్టించుకోలేదని, అంతేకాక కనీసం సేవాలాల్ మహారాజు గుడిని కట్టలేదని అన్నారు.పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రతి జిల్లాలో గిరిజన భవన్లు నిర్మించడమే కాకుండా, గిరిజనులకు అండగా ఉంటామన్నారు. ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా ప్రతి తాండాలోని గిరిజన బిడ్డలు, రైతు బిడ్డలు అందరూ ఆ కార్యక్రమానికి హాజరై అక్కడినుండి జలాలను తీసుకుని వచ్చి వారి తాండాలలో పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గతంతో పోలిస్తే ఇప్పటికి తాండాల పరిస్థితి ఎంతో మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నేశ్రీనివాస్ రెడ్డి ,జడ్చర్ల శాసనసభ్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, జి సి సి చైర్మన్ వాల్యా నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్ ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, ఎంపీపీ కమల మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని ఎంపీటీసీ స్నేహలత, సర్పంచ్ శంకర్ తదితరులు ఉన్నారు.



ఇద్దరు మంత్రులు వస్తున్న పెద్దయ్య పల్లి లో హంగామా ఏదీ ?

బాలానగర్ మండలం పెద్దపల్లి శివారులో ఎస్టీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రాష్ట్ర ఎక్సైజ్ క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్నప్పటికీ బ్యానర్లు లేవు మండుటెండర్ లోనే నిలిచి ఉన్న గిరిజనలు తమకు ఎవరికీ సమాచారం ఇవ్వలేదంటూ గిరిజన నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు ఇద్దరు మంత్రులు ఎంపీ ఎమ్మెల్యే వస్తే ఇదే నా హంగామా అని ఒక ఒక నాయకుని పైన ఫిర్యాదు చేశారు

ప్రతి విద్యార్థి క్రీడాల్లో రాణించాలి



నవతెలంగాణ -మహమ్మదాబాద్

ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఉమ్మడి గండీడ్ మండల జడ్పీటీసీ మాచార శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పాఠశాలల వాలీబాల్ టోర్నమెంటు,సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్14, అండర్17 పోటీల్లో నంచర్ల, జూలపల్లి, మహమ్మదాబాద్ బాలుర ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. అండర్ 17 లో బాలికల విభాగంలో నంచర్ల గురుకుల విద్యార్థినిలు, జూలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులపై గెలుపొంది. ప్రథమ స్థానం ఉండగా రన్నర్ గా జూలపల్లి విద్యార్థులు నిలిచారు. అండర్ 14 విభాగంలో గురుకుల విద్యార్థులు ప్రథమ స్థానంలో గెలుపొందగా కేజీబీవీ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి క్రీడల ద్వారా శారీరిక, ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రీడాలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.విద్యార్థులకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు మంచి ప్రతిభను చాటితే స్పోర్ట్స్ సర్టిఫికెట్ ఉంటే ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉంటాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయుడు జైపాల్ రెడ్డి, జూలపల్లి ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్, పిడి రమేష్ బాబు,చేన్న వీరయ్య,విజయానంద్ రెడ్డి,రిటైర్డ్ ఉపాధ్యాయులు బాలచందర్,ముంతాజ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్, ఆయా పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

నిండిన చిన్న చెరువు



నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్లో రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చిన్నకుంటల తరహా చెరువులు నిండాయి బాలనగర్. రాజాపూర్ వాగులు పొంగిపొర్లుతున్నాయి కొన్ని గ్రామాల సర్పంచులు చెరువుల వద్దకు బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి ,వార్డు సభ్యులు మమత వెళ్లి పూజలు నిర్వహించారు. గత సంవత్సరము కంటే ఈ సంవత్సరం కాస్త ఆలస్యంగా వర్షాలు రావడంతో చెరువులు నిండి కలకలలాడుతున్నాయన్నారు. బాలానగర్ గ్రామ నీటి అధారైతమైన చిన్న చెరువు నిండి ఆలుగు పారింది.

విద్యుత్‌ఘాతానికి పాడి ఆవు మృత్యువాత

నవ తెలంగాణ -బాలానగర్.

బాలానగర్ మండల పరిధిలోని చిన్నరేవెల్లి గ్రామానికి చెందిన మంగలి చంద్రకళ. దాదాపు 80 వేల రూపాయలు విలువచేసే పాడి ఆవు సోమవారం ఉదయం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్ తగిలి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పభుత్వం తరపునుంచి ఏదైనా ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని మండల తహసీల్దార్ కు విద్యుత్ అధికారులకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు

ఆశా వర్కర్ల హక్కులు అడిగితే అరెస్టు చేపిస్తారా

- ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుగుణ

నవతెలంగాణ- మిడ్జిల్

ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాదు హైదరాబాదు తరలి వెళ్తున్న ఆశా వర్కర్లను అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుగుణమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆశా వర్గాలను అరెస్టుకు నిరసనగా పోలీస్ స్టేషన్ ఎదురుగా ధర్నా చేపట్టారు. అనంతరం పోలీసులు వారిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, లక్ష్మి, రాజేశ్వరి, సుజాత ,యాదమ్మ, చెన్నమ్మ, విజయలక్ష్మి, అంజమ్మ, శారద బి ,లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వం నిర్బంధం ఆపాలి : సీఐటీయూ





నవతెలంగాణ - మహబూబ్ నగర్

హక్కుల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్బంధం ఆపాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే. గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం మూసాపేట అడ్డాకుల మండలాలలో సమ్మె శిబిరాలను సందర్శించి వారు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ, ఏఐటీయూసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. టీచర్లు, హెల్పర్లపైన వేధింపులకు పాల్పడుతూ ఫోన్లు ఇవ్వాలని తాళం చేతులు ఇవ్వాలని, సెంటర్లను విజీ ట్ చేస్తూ సిడిపిఓలు సూపర్వైజర్లు, పీడీ స్థాయిలో తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడాని ఉపసంహరించాలని వారు కోరారు. ప్రభుత్వం వేధింపులకు పాల్పడిన సమ్మె జరిగి తీరుతుందని సమ్మెలో పాల్గొన్న టీచర్లను హెల్పర్లను వారు అభినందించారు. దేశంలో ఏ ప్రభుత్వము తలపెట్టినటువంటి నిర్బంధం అంగన్వాడీల పైన రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన భయభ్రాంతులకు గురి చేస్తున్నదని తెలిపారు. ఈ సమ్మె జేఏసీగా జరుగుతుందని మొదట్లో బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం బీఆర్టియు, టీఎన్జీవో సంఘాలు కూడా సమ్మెలోకి వస్తున్నామని సమ్మెకు మద్దతుగా ఉంటామన్నారు. బాలనగర్ మండల కేంద్రంలో సోమవారం పర్యటించిన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ని కూడా కలిసి వినతిపత్రం అందజేశారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వము చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాల్సింది పోయి సమ్మె విచ్ఛిన్న నీ కి పాల్పడ ప్రభుత్వానికి తగదని, అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం దొంగలు చేసినట్లుగా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు.మరోవైపున ఇన్ని ఒత్తిడిలకు బెదిరింపులకు పాల్పడుతున్నప్పటికీ అంగన్వాడీ వర్కర్స్ జడ్చర్ల ,రాజాపూర్, బాలానగర్ ,భూత్పూర్ మూసాపేట, అడ్డాకుల మండలాల్లో సమ్మె కొనసాగుతుందని 12, 13 తేదీల్లో మిగతా మండలాల్లో కూడా సమ్మెలోకి వస్తారని వారు తెలిపారు .ఈ సమ్మెలో జిల్లా అంగన్వాడీ యూనియన్ నాయకులు పుష్పలత, సరోజ ,సత్యమ్మ ,పద్మ కవిత ,సుగుణ సిఐటియు నాయకులు సత్యన్నా తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

బాలానగర్ : ప్రభుత్వం అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని బాలానగర్లో అంగన్వాడీల సమ్మెలో సోమవారం జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. బాలానగర్ మండల కేంద్రంలో వచ్చిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గ ఆబ్కారి శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కలిసి వినతి పత్రం ఇచ్చారు. అధికారులు బెదిరింపులను ఆపాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని దీప్లా నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సునీత, కమల, సుజాత, రవి కుమారి, రాజేశ్వరి, స్వాతి, అలివేలు, బాలానగర్ రాజాపూర్ మండలాల అంగన్వాడీ టీచర్లు హెల్పరు పాల్గొన్నారు..

జడ్చర్ల:.అంగన్వాడీ టీచర్స్ కి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలనీ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. జడ్చర్ల స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెను ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ.. గత నెల రోజుల నుంచి ప్రభుత్వానికి అనేక పర్యాయలుగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ జిల్లా కార్యదర్శి ప్రభావతి, సరోజ ,రాజ్యలక్ష్మి ,హైమావతి ,పద్మ, సుజాత ,సరళ, అన్నమ్మ యాదమ్మ చెన్నమ్మ, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
వనపర్తి
2
మంగళవారం | సెప్టెంబర్ 12, 2023 | www.navatelangana.com

ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి: కలెక్టర్

వనపర్తి : ప్రజావాణి ద్వారా అందే ప్రతి అర్జీ నిశితంగా పరిశీలించి వెంటనే పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం పౌరుల నుంచి మొత్తం 60 అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు గృహలక్ష్మి పథకాల అమలు కొరకు లబ్ధిదారుల ఎంపికలు పారదర్శకంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారులు, తాహసిల్దారులు, ఎంపీడీవోలను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న జీఓ 58, 59 అర్జీలు సత్వరం పూర్తిచేయాలని సూచించారు.ప్రభుత్వం చేసే ఆర్థిక సహాయంతో ఎలాంటి లబ్ది పొంద వచ్చునో అందుకు తగిన సాంకేతిక సహకారాన్ని ప్రజలకు అందించాలని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యస్.తిరుపతిరావు ,ఆర్డిఓ పద్మావతి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కళ్ళకు గంతలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

వనపర్తి : కళ్లకు గంతలు కట్టుకొని సమగ్ర శిక్ష ఉద్యోగులు వనపర్తి జిల్లాలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 14వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. మినిమమ్ టైమ్స్ స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కానందువల్లే రిలే నిరాహార దీక్షలకు పూనుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖర్ గౌరవ అధ్యక్షులు శ్రీధర్, కోశాధికారి బాలవర్ధన్, మహిళా అధ్యక్షులు అరుణ, మీడియా ఇన్చార్జి వహీద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు శ్రీనాథ్, వెంకటేష్, సౌమ్యరాణి, రవి, సహాయ కార్యదర్శులు సరిత, రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అమలు చేయాలి

వీపనగండ్ల : పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. . వ్యవసాయ కూలీలకు 19 48 చట్టం ప్రకారంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం ల జీవో తెచ్చి కూలి రేట్లు పెంచాలని మండల తహసీల్దార్ వరలక్ష్మికి వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల, ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినా వ్యవసాయ పనులు చేసుకునే వ్యవసాయ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి 1948 చట్టం ప్రకారంగా కూలి రేట్లు పెంచాలి జీవో తీసుకురావడం జరిగింది ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కూలీల మీద భారాలు మోపే విధంగా నిత్యవసర ధరలను, వస్తువుల ధరలను పెంచిపోయి చూస్తుందన్నారు.చట్టాన్ని అమలు చేసి కూలీల రేట్లు పెంచాలని పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, వి, కృష్ణయ్య, నిరంజన్ కమిటీ సభ్యులు నరసింహ , రాములు తదితరులు పాల్గొన్నారు

డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఉన్న డిగ్రీ కళాశాలను ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) విద్యార్థి సంఘం సోమవారం పరిశీలించింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ మాట్లాడుతూ. ఆత్మకూరు డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు గదులు సరిపోవడంలేదని అదేవిధంగా కాంపౌండర్ వాల్ లేకపోవడం వల్ల కాలేజీలోనికి పాములు వస్తున్న పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు. డిగ్రీ కాలేజీలు అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తిచేయాలని కళాశాల పైన గదులు కట్టినారు గాని పైకి మెట్లు వేయలేదని కావున వాటికి మెట్లు వేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్నం తిన్న తర్వాత కడుక్కోవడానికి సరిపడే నీళ్లు కూడా లేని పరిస్థితి ఉందని నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ఇటీవల డిగ్రీ కళాశాలకు 50 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది కానీ పనులు ప్రారంభించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఆయన ఆవేద వ్యక్త పరిచారు, కావున విద్యార్థుల సరిపడా వసతులు లేక టీసీలు తీసుకొని ఇతర కాలేజీలకు చదవడానికి వెళ్లే పరిస్థితి ఉంది కావున సంబంధిత అధికారు లు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థుల సహకారంతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

వనపర్తి : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అడిషనల్ ఎస్పి రామదాసు తేజవత్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జీలను , జిల్లా అడిషనల్ ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అడిష్నల్ ఎస్పీ అధికారులను ఆదేశించారు.

దేహ దానం మహాదానం

వనపర్తి : దేహ దానం చేయడం ద్వారా నూతన మార్పు నాంది పలకాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా,ఎర్రవల్లి మండలం,ఏక్తాపూర్ గ్రామానికి చెందిన ఏ.ఎస్ మరియమ్మ (85) కుమారులుసుందర్,జార్జ్, కుమార్తెలుశారమ్మా,విజయమ్మ,కేజీయాకుమారి లు తమ తల్లి ఏ.ఎస్ మరియమ్మ పార్థివ దేహమును వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాల కు దానం చేసారు.మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సునందిని, అనాటమీ హెచ్ ఓ డి డాక్టర్ రోహిణి, అనాటమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎవిలిన్ జేమ్స్, వైద్య కళాశాల విద్యార్థులు,సిబ్బంది పార్థివ దేహంకు ఘనంగా స్వాగతం పలికి,పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందినీ మాట్లాడుతూ ఏ.ఎస్ మరియమ్మ (85) పార్థివ దేహమును కుమార్తెలు, కుమారులు, ప్రభుత్వ వైద్య కళాశాలకు దానం చేయడం అభినందనీయమన్నారు.ఏ.ఎస్ మరియమ్మ దేహ దానం చేయడం ద్వారా కుమార్తెలు కుమారులు సామాజిక స్పృహ ను చాటుకున్నారన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ కు చెందిన జంగాల బండలమ్మ అనారోగ్యంతో మరణించారు. స్థానికంగా ఉన్నవారు సమాచారం ఇవ్వడంతో శ్రీ శివ సాయి సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి దహనసంస్కారాల నిమిత్తం క్రింద 5000/-(అయిదు వేలు) ఆర్థిక సహాయం ప్రకటించారు. సహాయాన్ని మృతురాలి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి దశరథం, కార్యదర్శి బీచుపల్లి, యూత్ సభ్యులు స్వామి, ఆంజనేయులు, కిట్టు, రాము, రాకేశ్, శివ, శేఖర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

పాన్‌గల్ : పాన్గల్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, సర్పంచ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బాల్య నాయకులు మాట్లాడుతూ, ఎంపీడీవో పరిధిలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు, యూనిఫామ్స్, సబ్బులు, నూనెలు, ఇవ్వాలన్నారు. అర్హులైన గ్రామపంచాయతీ కార్మికులందరికీ కూడా పెన్షన్ సదుపాయాలు కల్పించాలని ఎంపీడీవో గారిని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని ఎంపీడీవో నాగేష్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, యాదగిరి ,సుగ్రీవుడు, నాయకులు బాలస్వామి, కిషన్ నాయక్ ,రంగస్వామి, ఆది స్వామి, ఆది హరిజనయ్యా, తిరుపతయ్య, వెంకటయ్య, లాల్య ,ఎల్ల స్వామి,బాలకృష్ణ, రాజు కృష్ణమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ, వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవనీత్ సాయి ఆగ్రో ఇండస్ట్రీస్‌ని ప్రారంభం



పెద్దమందడి : సాగునీరు రావడంతో రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామనిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామ శివారులో మండల రైతు బంధు అధ్యక్షులు రాజాప్రకాష్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన నవనీత్ సాయి ఆగ్రో ఇండస్ట్రీస్ ని మంత్రి లాంచనంగా ఆయన ప్రారంభించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సాగునీరు తేవడంతో రైతులు సుఖ సంతోషాలతో సుభిక్షంగా పంటలు పండించుకుంటున్నారని అన్నారు. వలసల జిల్లా గా ఉన్న పాలమూరు నేడు తెలంగాణ ఏర్పాటు తర్వాత దాదాపు 8 రాష్ట్రాల నుంచి కూలీలు ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రం వైపు వస్తున్నారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండలంలోని ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ సవరణల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ -వనపర్తి

ఎస్.ఎస్.ఆర్. 2023 లో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి సంయుక్త ఎన్నికల అధికారులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం భాగంగా నూతన ఓటరు నమోదు, జాబితాలో సవరణల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 18, 19 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, లింగ నిష్పత్తి వారీగా దరఖాస్తు ఫారాలను పరిశీలించి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ నూతన ఓటర్ నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించడంతో పాటు ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల



ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఓటరు నమోదు తో పాటు ఓటరు జాబితాలో సవరణలపై ప్రజలను చైతన్యపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సాంస్కృతిక సారథి కళాబృందం చే ఓటరు నమోదుపై కళాజాత నిర్వహించడం జరుగుతుందని, దివ్యాంగులు, వయోవృద్ధులను ఓటరు జాబితాలో ప్రత్యేక మార్కింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. జనాభా, లింగ నిష్పత్తి ప్రకారంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కళాశాలలలో 18, 19 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటరు జాబితాలో చేర్చే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్టాంజనేయులు
- నిరవధిక సమ్మె చేపట్టిన ఉద్యోగులు


వనపర్తి : పెండింగ్లో ఉన్న అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ మినీ టీచర్స్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కోట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, హెల్ప ర్స్, మినీ టీచర్స్ సెంటర్స్ బంద్ చేసి తమ హక్కుల సాధన కోసం నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000/- చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు 10 లక్షలు, హెల్పర్ కు 5 లక్షలు ఇవ్వాలని, చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడిలపై అధికారు లు అనేక రకాల వేధింపులు ఆపాలని అన్నారు . భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని ,అనేక రకాలుగా భయపెట్టి సంతకాలు కొందరుతో చేయించడం జరిగిందని అయినా అంగన్వాడి టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లు ఈ సభకు రావడం విజయవంతం చేయటం జరిగిందని అంగన్వాడీలకు సిఐటి యు జిల్లా కార్యదర్శి అభినందనలు తెలిపారు. సిఐటియు



జిల్లా అధ్యక్షులు ఎం .రాజు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద ,జిల్లా కార్యదర్శి బి. నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి .కవిత , సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, అర్. ఎస్ . రమేశ్ , మాట్లాడుతూ మన పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని అన్నారు. 2018 అక్టోబర్లో కేంద్రం పెంచిన వేతనాన్ని టీచర్లకు 1500 , హెల్ప ర్ లకు 750, మినీ టీచర్లకు 1250 రాష్ట్రప్రభుత్వం ఏరియాస్ తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మయూరి, రమాదేవి, సునీత, రాధ , సుమతి , నాగేంద్రమ్మ ,భాగ్యలక్ష్మి, అరుణ, జ్యోతి , విజ్జు లతా ,విజయభారతి, అలివేల, ఈశ్వరమ్మ ,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. టీచర్లు, హెల్ప ర్ లు,మినీ టీచర్లు 1000 మంది పాల్గొన్నారు.

పబ్లిక్ క్లబ్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

అచ్చంపేట రూరల్ : పబ్లిక్ క్లబ్ , అచ్చంపేట సామాజిక సేవలలో తనకంటూ ఒక ప్రత్యేక శైలి లో ముందుకు పోతున్నదని పబ్లిక్ క్లబ్ సేవలను అభినందిస్తున్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం నాడు అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తనను మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన పబ్లిక్ క్లబ్ కార్యవర్గ సభ్యులను ఆయన శాలువా కప్పి సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1971 సంవత్సరంలో ఏర్పాటు అయిన పబ్లిక్ క్లబ్ దినదినంగా అభివృద్ధి చెందుతూ , తమకంటూ ఒక ప్రత్యేకమైన పంతాలో కొనసాగుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పబ్లిక్ క్లబ్ అభివృద్ధికి గాను ప్రభుత్వ పరంగా మరియు తన వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తానని, క్లబ్ అభివృద్ధికి 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని అన్నారు. నూతనంగా ఎన్నికైన పబ్లిక్ల అధ్యక్షులు దామోజీ సతీష్ కుమార్ మాట్లాడుతూ 1979కి పూర్వమే మర్యాద గోపాలరెడ్డి, పట్టణ ప్రముఖులు ఏర్పాటుచేసిన ఈ క్లబ్ సామాజిక సేవలలో ఎప్పుడు ముందుంటూ తన పాత్రను పోషిస్తూ వచ్చిందని, అదే సామాజిక బాధ్యతను మా కార్యవర్గం కూడా పోషిస్తుందని తెలిపారు. క్లబ్బులో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గారు పెద్ద



మనసుతో క్లబ్ ఇండోర్ స్టేడియంలో సెటిల్ క్రీడా అభివృద్ధికి గాను 10 లక్షల రూపాయల వ్యయంతో వుడెన్ మరియు సింథటిక్ కోర్టు ఏర్పాటు చేశారని, ఇందుకుగాను ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. నాపై నమ్మకంతో నన్ను, నా ప్యానెల్ ను మరో పర్యాయం ఎన్నుకున్న పబ్లిక్ క్లబ్ గౌరవ సభ్యులకు మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దామోజీ సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి జై శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి పకల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్, సహాయ కార్యదర్శి ఎంఏ కాలిక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కే. తులసి రామ్ నాయక్, టిఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, అమినోదిన్, పులిజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక

నవ తెలంగాణ వనపర్తి

వనపర్తి మున్సిపాలిటీ నాలుగవ వార్డు నర్సింగాయపల్లి నుండి 30 మంది కాంగ్రెస్ ను వీడి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, అల్లం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ఆధ్వర్యంలో స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు మంత్రి ఎమ్మెల్యేలు కండువాలు



కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సిరిగిరి మన్యం, రాకాసి శేఖర్ రెడ్డి, నక్క బాలస్వామి, మండ్ల బాలరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన గారి ఆధ్వర్యంలో గగనం మహేష్, గగనం మాసన్న, మోతే సైదులు, శిరిగిరి జనార్ధన్, సిరిగిరీ సత్యం, గగనం పరమేష్ , గగనం శ్రీనివాసులు. (మహిళలు) సీరిగిరి నాగమణి,గగనం పద్మ,గగనం కృష్ణమ్మ,గగనం జమ్ములమ్మ, మోతే రాధమ్మ, దూపం లక్ష్మి,గగనం శంకరమ్మ తదితరులుఉన్నారు.

నీరు అందిస్తేనే రైతులకు ప్రయోజనం. : నాగం

నవ తెలంగాణ- కంద నూలు

ముఖ్యమంత్రి కేసీఆర్ మూడు సంవత్సరాలలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేసి 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని శంకుస్థాపనలో హామీ ఇచ్చి సంవత్సరాలు గడిచిన పనులను పూర్తి చేయకుండా మరోసారి ఎన్నికలలో రైతులను మోసం చేసేందుకు ఈ నెల 16న పనులు పూర్తికాకుండానే ఒక్క మోటార్ను ప్రారంభించేందుకు రానున్నారని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి విమర్శించారు సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత లోపించడం వల్ల పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభం గత పాలకుల కేసుల వల్లే ఆలస్యమైందని మంత్రులు ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారని కేసులు ఎవరు వేశారు ఎందుకు వేశారనే అంశాన్ని ప్రజలకు వివరించడం లేదని తాను మోటర్ల కొనుగోలులో జరిగిన భారీ అవినీతి పైన మాత్రమే కేసు వేయడం జరిగిందని పనులను ఆపాలని ఏ రోజు కేసు వేయలేదు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి మండల పార్టీ అధ్యక్షుడు కోటయ్య మున్సిపాలిటీ అధ్యక్షుడు పాండు పిసిసి నాయకులు బాలా గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మయ్య తెలకపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంతోష్ రావు కౌన్సిలర్ నిజాముద్దీన్ నాయకులు సత్యం భీముడు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రిలే నిరాహార దీక్షకు మద్దతు

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషించారు. సమగ్ర శిక్షా అభియాన్ డిమాండ్లను వెంటనే పరిక్షించాలని, ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా మీ డిమాండ్లని వారికి తెలుపుతామని అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, పిసిసి మెంబర్ బాలా గౌడ్, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజీపేట పాండు, నాగర్ కర్నూల్ మండల పార్టీ అధ్యక్షుడు సి కోటయ్య,తాడూరు మండల పార్టీ అధ్యక్షుడు ఇతోలే లక్ష్మయ్య, బిజినపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రాములు సీనియర్ నాయకులు లక్ష్మయ్య, వాలియా నాయక్, భీముడు, సత్యం, శంకర్ వెంకటేష్,పాషా, రాజు,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- తెలకపల్లి

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైదరాబాద్ నగరంలోని కోటి కమిషనరేట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు చలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లినట్లు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల నాయకులు స్వప్న కురువమ్మ భారతి కళావతి తదితరులు పాల్గొన్నారు..

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.

నవతెలంగాణ - కొల్లాపూర్

ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలంటూ ఈరోజు చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి బయలుదేరుతున్న ఆశలనుపోలీసులు ఉదయం 5 గంటల నుంచి ఆశా వర్కర్లను అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ ఖండించారు ఈ కార్యక్రమంలో చెన్నమ్మ,శ్రీదేవి శివ లీల, గౌరమ్మ నిర్మల, జ్యోతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

రాకపోకలను పునరుద్ధరించిన మున్సిపల్ చైర్మన్

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా 3వ వార్డు పరిధిలో మల్లంకుంట దగ్గర్లో పెద్ద కాలువ దగ్గర నీరు ఉధృతంగా ప్రవహించటం వల్ల నీరు మొత్తం ప్రధాన రహదారి మీదకు వచ్చి వాహనదారులకు, ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న విషయాన్ని తెలుసుకున్న చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్ హుటాహుటిన అక్కడకు చేరుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరింపజేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శీహరి రాజు, ఎఈ హేమలత, కౌన్సిలర్లు సోమ్లు నాయక్, రమేష్ రావు, మనోహర ప్రసాద్, రమేష్ యాదవ్, ఖాజా బీ, ఖుతుబుద్దిన్, లావణ్య వెంకటేష్, అంతటి శివ, తగరం శ్రీను, మాజీ కౌన్సిలర్ గడ్డం పర్వతాలు, వివిధ వార్డుల స్పెషల్ ఆఫీసర్స్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బల్మూరు : మండల పరిధిలోని బాణాల గ్రామానికి చెందిన సమీన బేగం మరణించిన విషయం తెలుసుకొని, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు పరామర్శించి 50 కిలోల బియ్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాణాల మాజీ సర్పంచి విష్ణు,హంక్య నాయక్,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఇమ్మడి కొండల్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మహేష్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రవి, చిక్కుడు కొండల్,బిక్కియ నాయక్, రాజు ఉన్నారు.

ప్రతి కార్యాలయానికి సొంత భవనం : మంత్రి

వనపర్తి : ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా అవసరమైన ప్రభుత్వ కార్యాల యాలను వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ సర్కిల్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలోనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు అవసరమైన వాటికి స్థలాలు కేటాయించాలని కలెక్టర్ ను ఆదేశించారు. అలంపూర్ ఎమ్మెల్యే వీ.ఎం. అబ్రహం, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలు పరిశీలన

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో వరి పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి డా కేశ్వర్ గౌడ్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో అక్కడక్కడ గుంపులుగా ఏర్పడి చేను పసుపు రంగులోకి మారి సల్ఫైడ్ ప్రభావం ఏర్పడిందన్నారు. వరి చేనులో నేల మెత్తబడి చాలా లోతుగా దిగుబడడంతోపాటు బుడగల రూపంలో గాలి బయటికి వచ్చి దుర్గంధ వాసన రావడం వంటి లక్షణాలు ఉన్నాయన్నారు అధికంగా నీళ్ల లేకుండా చేస్తూ గాలి తగిలేలా చూడాలన్నారు

ఎంపీటీసీకి ఘన నివాళి

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి,కొత్తపల్లి గ్రామంలో ఎంపిటిసి లేని లోటు బిఆర్ఎస్ పార్టీకి తీరనిదని మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ జన్ను వెంకట్ నారాయణ అన్నారు.సోమవారం దుప్పల్లి ఎంపిటిసి శాంతమ్మ భర్త పెద్ద తిమ్మన్న జ్ఞాపకార్థ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణను ఓదార్చి ఇంట్లో వారందరికీ ధైర్యాన్ని నెలకొల్పారు.వీరి వెంట ఎంపిటిసి సరస్వతి రాంచందర్,ఉప సర్పంచ్ మనివర్ధన్, నాయకులు సుక్కల మల్లేష్,మధు, తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ టీచర్స్ ను నమ్మించి మోసం కేసీఆర్ ప్రభుత్వం

వనపర్తి : పట్టణ కేంద్రంలోని మరికుంట వద్ద అంగన్వాడి టీచర్స్ పెద్ద ఎత్తున తమ డిమాండ్లను పరిష్కరించాలని ధర్నా చేస్తున్న నేపథ్యంలో ఇట్టి ధర్నాకు సంఘీభావం తెలియజేసిన మాజీ మంత్రివర్యులు డాక్టర్ జి చిన్నా రెడ్డి మాట్లాడుతూ కనీస వేతనం 26000 రిటైర్మెంట్ వయసును తగ్గించాలని రిటైర్మెంట్ తర్వాత పది లక్షల రూపాయలు వారికి ఇవ్వాలని పలు డిమాండ్లను ప్రభుత్వ వెంటనే పరిష్కరించి వారిని తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ గారు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు సమద్,భాస్కర్, గోపాల్ పెట మండల ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్,ఎస్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

17న విజయభేరి బహిరంగ సభ

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 14 మండలాల అధ్యక్షులు మరియు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి గారు పాల్గొన్నారు. మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ వనపర్తి జిల్లా మండలాల పట్టణాల నుంచి గ్రామాల నుంచి అన్ని బూతుల నుంచి కనీసం 15 నుంచి 50 మంది దాకా తరలిరావాలని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సమ్మద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి మహిళా రాష్ట్ర కార్యదర్శి కాటమోని తిరుపతమ్మ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పర్వతాలు కృష్ణయ్య గౌడ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు మున్సిపల్ కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి మండల పార్టీ అధ్యక్షులు వనపర్తి వెంకట్ నారాయణ పర్వతాలు రాములయ్య పెంటన్న విజయ్ కుమార్ విజయ్ కుమార్ విజయ వర్ధన్ రెడ్డి చంద్రశేఖర్ బీరన్న బీచ్పల్లి నాగన్న జగదీష్ ప్రవీణ్ కుమార్ రెడ్డి భాస్కర్ దేవిజా నాయక్ సేవాదళ్ ఉపాధ్యక్షులు ఇర్షాద్ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ పాతపల్లి చంద్రశేఖర్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియాకో కన్వీనర్ పోలిశెట్టి ప్రతాప్ పెద్దమందడి సోషల్ మీడియా కన్వీనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వ హృదయంతో స్పందించిన మేఘ రెడ్డి

రేవల్లి : వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండలం లోని 9వ వార్డు చెందిన చనగల రాజు కథ కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగాలేక మృతి చెందారు ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డి మానవతా హృదయంతో స్పందించి వారి



కుటుంబ సభ్యులకు గోపాల్పేట్ టౌన్ అధ్యక్షుడు శివన్న మరియు ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ మాజీ సర్పంచ్ మేస్త్రి బాలయ్య పులకేపాడు మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి వార్డు నెంబర్ కేతపల్లి వెంకటయ్య ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో మేఘారెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బ్యాదరి శాంతయ్య శ్రీరాములు కురుమయ్య ఉప్పరి యాదగిరి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ ఓ సీ అందజేత.,

ఆత్మకూర్ : ఆత్మకూరు మండల పరిధిలోని వీరరాఘవపురం గ్రామానికి చెందిన చిన్నయ్యకు అనారోగ్యం కారణంగా హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నార్సు చికిత్సకు దాదాపుగా రెండు లక్షల 50 వేల రూపాయలు ఖర్చవుతుంది, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎవరు సహాయం చేయలేదని చిన్నయ్య తనయుడు సురేష్ తెలిపారు .ఈ విషయాన్ని మక్తల్ టిఆర్ఎస్ నేత వి జే ఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లాడు. ఆయన వారి ఆర్థిక పరిస్థితులను ఇబ్బందులను తెలుసుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు గారి సహకారంతో ఒక లక్ష 25 వేల రూపాయల విలువ గల ఎల్ ఓ సి ఇప్పించి బాదిత కుటుంబానికి అండగా నిలిచారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వీపనగండ్ల.

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన గుంద్రాల, నారాయణ గౌడ్ అనారోగ్యం తో బాధపడుతూ సోమ వారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న టి పి సి సి రాష్ట్ర మహిళా కార్యదర్శి తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పది వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు

నవతెలంగాణ
3
నాగర్ కర్నూల్
మంగళవారం సెప్టెంబర్ 12, 2023 www.navatelangana.com

సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి.

• జడ్పీ చైర్ పర్సన్ బి శాంత కుమారి రవీందర్

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామీణ అభివృద్ధి, విద్యా మరియు వైద్యం, స్త్రీ శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమ,ఆర్థిక మరియు నిర్మాణ పనులు వివిధ అంశాల పై జరిగిన ఇందులో ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వినిపించారు. జడ్పీ చైర్ పర్సన్ బి శాంతా కుమారి రవీందర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని గ్రామాలలో హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాబ్ కార్డులు లేని అందరికీ అందించాలి అన్నారు, మొక్కలను ముఖ్యంగా జంతువుల నుండి మొక్కల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. అధికారులు ఆ దిశగా సాగుతు ప్రజలకు అందుబాటులో ఉండా లన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గౌరమ్మ,చిట్టెమ్మ, బాగ్యమ్మ, ప్రతాప్ రెడ్డి, శ్రీశైలం, దయాకర్ రెడ్డి, మంత్రియ్య, జడ్పి సీఈఓ ఉషా జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి : తహసిల్దార్

బల్మూరు : అర్హులైన 18 ఏళ్ల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తాసిల్దార్ సలీముద్దీన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ రవి పరంగి, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ రవి పరంగి , బల్మూరు మండలం తహసీల్దార్ ఎండి సలీముద్దీన్ ,ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ దూప్సింగ్ గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ కె అశోక్ , కే కృష్ణ గోపాల్ , అధ్యాపకులు వెంకటస్వామి. కళాశాల సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు జూనియర్ అసిస్టెంట్ అశోక్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్ నరసింహులు గారు, లక్ష్మణ స్వామి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జీపీ అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే

బల్మూరు : గ్రామపంచాయతీ ద్వారా నిర్మిస్తున్న షట్టర్లు గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు మండలంలోని చెన్నారం గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించిన షటర్లను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెనేపల్లి అరుణ, పిఎసిఎస్ చైర్మెన్ జబ్బు నర్సయ్య యాదవ్, జెడ్పిటిసి లక్ష్మీ వెంకట్ రెడ్డి, సర్పంచ్ రవిచందర్ రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, నాయకులు చుక్కారెడ్డి, నాగేశ్వర రావు, మల్లేష్, శివ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

తెలకపల్లి : కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమం సాధ్యమని నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో "గడప గడప కు కాంగ్రెస్" కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలకు మౌలిక వసతులు సంక్షేమ పథకాలు అందాయన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, ఐ ఎన్ టియుసి నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభకు మమ్మురంగా సన్నహాలు

కొల్లాపూర్ రూరల్ : ఈ నెల 16 న సిఎం కేసీఆర్ చేతుల మీదుగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు ప్రారంభం ,భారీ బహిరంగ సభకు మమ్మురంగా సన్నహాలు జరుగుతున్నాయి..ఈ సందర్భంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు దగ్గరికి వెళ్లే రహదారులను పనులను ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి.. రవిదంర్ రావు గారితో కలిసి పర్యవేక్షించారు.రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులుతో మాట్లాడి నాణ్యత లోపం లేకుండా పటిష్టంగా ఉండేటట్లు వీలైన తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మురికి కాల్వ స్థలం కబ్జాకు యత్నం...!

నవ తెలంగాణ -అచ్చంపేట



లింగాల రోడ్డులో గల పాత ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా ఉన్న మురుగు కాలువ స్థలాన్ని కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పట్టణంలో జరుగుతుంది. పట్టణం లో పలు కాలనీలలో మురికి కాలనీ నిర్మాణాలు చేస్తున్నారు. కానీ నిత్యం ప్రజలతో , వాహనాలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో 8 ఏళ్లు గడుస్తున్నప్పటికీ మురికి కాలువ నిర్మాణం చేపట్ట కపోవడంతో స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు అనేక ఆరోపణలు విని పిస్తున్నాయి. వారం రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీ కృష్ణ మురుగు కాలువను పరిశీలించారు. వెడల్పు చేయకపోవడంతో మురుగు నీరు మిషన్ భగీరథ నీళ్లు లీకేజీ కారణంగా రోడ్డుపైనే నీళ్లు వస్తున్నాయి.. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోగాలకు అంతరాయం ఏర్పడుతుంది. ప్రజల సౌకర్యార్థాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సి పాలిటీ అధికారులు వెంటనే మురుగు కాలువ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజావాణికి అధికారులు డుమ్మా



బల్మూరు : ప్రజల సమస్యల పరిష్కా రానికి వేదిక అయిన.. ప్రజావాణి కార్యక్రమం అధికా రులు డుమ్మా కొడుతుండడంతో, ఈ కార్యక్రమం పట్ల మండల ప్రజల్లో విశ్వాసం లేకుండా పోయిందని కార్యాల యానికి వస్తున్న ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రానికి వెళ్లి నేరుగా జిల్లా స్థాయి అధికారులతో తమ సమస్యలు చెప్పుకునేందుకు కష్టతరమవుతుందని భావించిన అధికారులు ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసినప్పటికీ అమలులో అధికారులు సకాలంలో హాజరు కాకపోవడంతో కార్యక్రమాన్ని నేరుగా అరుస్తున్నారని పలువురు యువకులు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో వివిధ శాఖలకు చెందిన 16 విభాగాల అధికారులు హాజరు కావలసి ఉండగా సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి కేవలం ఇద్దరు అధికారులు మాత్రమే హాజరయ్యారు.

అంగన్వాడి కేంద్రంలో పిల్లలేరి..?

నవతెలంగాణ -బల్మూరు



మండల పరిధి లోని చెన్నారం గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం లో ఎంపీడీవో దేవన్న పరిశీ లించారు. అంగ న్వాడీ కేంద్రంలో పిల్లలేరి అంటూ ప్రశ్నించారు. ముగ్గురు పిల్లలేనా ప్రీ స్కూల్ పిల్లలు అంటున్న ప్రశ్నించగా ఏడు మంది ఉన్నారని ముగ్గురు మాత్రం వచ్చారని తెలిపినట్లు ఎంపీడీవో తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం ఇంకా వండలేదు ఏమిటని ప్రశ్నించారు. సమ్మెలో ఉన్నవారు సమ్మె చేస్తుండగా ఉన్నవారు సెంటర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు. పరిశీలించిన సమయంలో సర్పంచ్ రామచంద్ర రెడ్డి ఎంపీ ఓ ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ- కందనూలు



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూలు ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 52 వినతులు స్వీకరించారు.దరఖాస్తులు విద్యా, రెవిన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింగ్ రావు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ టికెట్ పై వీడని ఉత్కంఠ..!

• టికెట్ విషయంలో ఎవరి ధీమా వారిదే..







నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయంలో ఉత్కంఠత వీడడం లేదు. పార్టీ టిక్కెట్ విషయంలో ఎవరికీ వారే ధీమాతో ముందుకు సాగుతున్నారు. మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి టికెట్ విషయంలో ధీమాతో ముందుకు సాగుతున్నారు. ఎన్నారై రాఘవేందర్ రెడ్డి గత ఏడాది క్రితం నియోజకవర్గం లో రాజకీయ రంగ ప్రవేశం చేసి క్రియాశీల రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన అక్కడ లక్షలాది రూపాయల విరాళాలు అందజేస్తూ ప్రజల ఆధార అభిమానాలు చురగొంటున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇప్పటికే పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆయనకు పార్టీ టికెట్ ఇస్తే సునాయాసంగా విజయం సాధిస్తారన్న అభిప్రాయం పార్టీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వంశీచంద్ రెడ్డి మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు ఆయన ఎలాంటి సహకారం అందించలేదన్న విమర్శలు ఉన్నాయి. అనంతరం 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్ నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలైన ఆయన ఆ తర్వాత నాలుగు ఏళ్ల పాటు కల్వకుర్తి నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడలేదన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల పార్టీ అధిష్టానం పలుమార్లు సర్వే చేపట్టగా పార్టీ శ్రేణులు ప్రజలు సుంకిరెడ్డి వైపు మొగ్గు చూపినట్లు సమాచారం. జాతీయస్థాయిలో ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్న వంశీ పలుకుబడి ఉపయోగించి ఒకవేళ కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కించుకుంటే ఇబ్బందికర పరిస్థితిలో ఉంటాయన్న అభిప్రాయం పలువురు పార్టీ ముఖ్య నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

-గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్లు..!

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇస్తామని పార్టీ అధిష్టానం ఇప్పటికే పలుమార్లు ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలోనే కల్వకుర్తి నియోజకవర్గం టిక్కెట్టు ఎవరికి దక్కుతుందో అంతుచిక్కడం లేదు ప్రజాబలం ఉన్న వ్యక్తులకు టికెట్ వస్తుందా లేదంటే జాతీయస్థాయిలో చక్రం తిప్పే నాయకులకు టికెట్ వస్తుందా అన్నది తేలాల్సి ఉంది. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాత్రం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వైపు మొగ్గుచూపుతున్నట్లు రాజకీయ వర్గాలలో చర్చ కొనసాగుతుంది. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి ముందుకు సాగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ఇస్తే సంతోషం లేదంటే వారి ఇష్టం అంటూ రాఘవేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ముందు ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

16న సీఎం సభకు రైతులు హాజరవ్వాలి: ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : ఈనెల 16న కేసీఆర్‌చే కొల్లాపూర్ నియోజక వర్గంలోని నార్లాపూర్ లో ప్రారంభం కానున్న పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, అనంతరం నిర్వహించబడు బహిరంగ సభకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రైతులందరూ పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు కోరారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయిన పాలమూరు వలసలను గత ప్రభుత్వాలు ఆపలేకపోయాయన్నారు. సీఎం కేసీఆర్ పాలమూరు ప్రజలపై ప్రత్యేక దృష్టిని పెట్టి వలసలను నివారించి కారణజన్ముడు అయ్యారని అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కాబట్టే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడంతో ఆగకుండా పలుకోర్టులలో, బచావత్ ట్రిబ్యునల్ లో, కృష్ణ బోర్డులలో కేసులు వేసి ఇట్టి ఎత్తిపోతల పథకాన్ని ఆపాలని ఎన్నో కుట్రలు చేసినా ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టువదలని విక్రమార్కుడిలా ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభత్సవం చేయబోతున్నారని అక్కసుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అసమర్థపు మాటలతో ప్రజలను వంచించాలని చూస్తున్నారని వీరికి తగిన గుణపాఠం రైతులే చెపుతారని అన్నారు.17న పారే కృష్ణమ్మ జలాలతో అన్ని గ్రామాలలోని గ్రామదేవతలకు పాదాభిషేకాలు చేయాలని రైతులను ఆయన కోరారు. అంతకుముందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి బలుస అరుణ, మాజి మున్సిపల్ చైర్మన్ తులసీరాం నాయక్, నాయకులు చెన్నకేశవులు, జబ్బు నర్సయ్య యాదవ్, లోక్యనాయక్, అమీనొద్దీన్, బండపల్లి వెంకటయ్య, రవీందర్ రావు, బాలరాజు, నూనె నారాయణ, శ్రీరామ్, పాల్గొన్నారు.

ప్రపంచం నివ్వెర పోయే విధంగా సుజల దృశ్యాన్ని చూడబోతున్నారు : మంత్రులు

నవతెలంగాణ - కొల్లాపూర్



సెప్టెంబర్ 16న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రపంచం నివ్వెర పోయే విధంగా సుజల దృశ్యాన్ని చూడబోతున్నారు. పాలమూరు జిల్లా ప్రజలు కళ్ళలో ఒత్తులు పెట్టుకొని చూసిన ఎన్నో ఏళ్ల కల సాకారం కాబోతుంది - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు ప్రారంభోత్సవం చేయడంతో పాలమూరు ప్రజల కలలు సాకారం కాబోతుంది - రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఎన్నో ఏళ్లుగా సుదీర్ఘకాలం ఎదురుచూస్తున్న ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల కల సెప్టెంబర్ 16న సాకారం కాబోతుందనీ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా సెప్టెంబర్ 16న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ను ప్రారంభించబోతున్న నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, స్థానిక శాసన సభ్యులు బీరమ్ హర్షవర్ధన్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, ఐ.జి. షానవాజ్ ఖాసిం తో కలిసి ఏర్పాట్లను, బహిరంగ సభా స్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ శతాబ్దపు ఇంజనీర్ల విజయోత్సవాలలో పి. ఆర్.ఎల్. ఐ ప్రారంభోత్సవం ఒకటి ఉండిపోతుందని చెప్పారు. ప్రపంచంలోనే అతి భారీ మోటార్లు ఒక్కోటి 145 మెగావాట్ల సామర్థ్యం కలిగినవి దాదాపు 300 మీటర్లు దిగువన ఉన్న కృష్ణా జలాలను 600 మీటర్ల పైన ఏత్తిపోయడం అనేది సాంకే తిక రంగంలో ఒక గొప్ప విజయంగా అభివర్ణించారు 16కే తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా మోటార్లను ప్రారంభించి అనంతరం పి.జి. కళాశాల ఎదురుగా ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అచ్చంపేట శాసన సభ్యులు గువ్వల బాలరాజు, కొల్లాపూర్ శాసన సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, ఐ.జి. షానవాజ్ ఖాసీం, జోగులాంబ డిఐజి. ఎల్.ఎస్. చౌహాన్, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కె. మనోహర్, మహబూబ్ నగర్ ఎస్పీ నర్సింహ, నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, గద్వాల ఎస్పీ సృజన, ఇరిగేషన్, ఆర్.అండ్.బి. శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, మంత్రుల వెంట పాల్గొన్నారు.

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి :సీఐటీయూ



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన 26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాగర్ కర్నూల్ పాత కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీలు టెంటు వేసుకొని నిరవధికసమ్మె చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు , అంగన్వాడి జిల్లా నాయకురాలు వెంకటమ్మ అంజనమ్మ జయమ్మ కౌసల్య సుగుణ అనురాధ కృష్ణవేణి భాగ్యమ్మ అలివేల జయమ్మ, పాల్గొన్నారు.

కొల్లాపూర్ : అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన 26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొల్లాపూర్ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో అంగన్వాడీలు దీక్ష చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా నాయకురాలు కే నీరజ, లక్ష్మి దేవి, నాగమణి, రమాదేవి, నిర్మల, ఈశ్వరమ్మ, పెంటమ్మ, పద్మ, సఫియా సుల్తానా, కంరు నిస్సా బేగం,షాహీన్, సపియ, పుష్పలత, జమ్రుద్ బేగం, జయమ్మ. పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపడుతున్నామని, అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ సోమవారం డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలో మొదటి రోజు నిరవధిక సమ్మె సందర్భంగా అచ్చంపేట వీధులలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం కార్యక్రమం చేపట్టారు. అనంతరం అమర వీరుల స్థూపం ముందు సమ్మె శిబిరంలో కూర్చొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మద్దతుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశానాయక్ , ప్రజా సంఘాల నాయకులు గిరిజన సంగం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు,అంగన్వాడి యూనియన్ నాయకురాలు మంజుల, శాంతమ్మ, భారతి, సృజన, చంద్రకళ, దీవెన, శాంత, హైమావతి, నీలావతి, మంజుల, పుష్పావతి,మైత్రి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : అంగన్వాడీలకు ఇన్సూరెన్స్ కల్పించాలి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న డిమాండ్ చేశారు. సోమవారం తాడూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మీ అంగన్వాడీలు టెంటు వేసుకొని నిరవధిక సమ్మె చేశారు. కార్యక్రమంలో సుచిత్ర. సువర్ణ శారద విజయ, అరణ, శకుంతల, సుజాత ,చంద్రకళ నిర్మల, యదమ్మ పాల్గొన్నారు

బిజినేపల్లి : బిజినేపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో అంగన్వాడీలు టెంటు వేసుకొని నిరవధికసమ్మె చేశారు. కార్యక్రమంలో వర్ధం పర్వతాలు ,అంగన్వాడి జిల్లా నాయకురాలు రజియా బేగం విజయలక్ష్మి, గీతా రాణి, మంగమ్మ ,విజయలక్ష్మి ,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన 26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్లు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి అశోక్, సువర్ణ అంజలి శ్రీదేవి భారతి లక్ష్మీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : అంగన్వాడీ లలో పనిచేసే ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనం 26వేల రూపాయలను ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం, మండల అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నిర్మల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్త బస్ షెల్టర్ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో మండల అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మెను చేపట్టారు. కార్యక్రమంలో సాయి లీల, జ్యోతి, శైలిజ ,సులోచన, కృష్ణవేణి, అలివేల, గీత, మాధవి ,చంద్రకళ, భారతి, జ్యోతిలక్ష్మి, అంజనమ్మ, ఖాజాబీ ,రేవతి ,తయబ, విద్యావతి , నిర్మల, అలివేల తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుడి మృతి

తెలకపల్లి : మండల పరిధిలోని చిన్నముద్దునూరు గ్రామానికి చెందిన సీనియర్ బీఎస్పీ నాయకులు సూర్యపాకుల కృష్ణయ్య మరణించిన వార్త తెలుసుకున్న నాగర్ కర్నూల్ బీఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ కృష్ణయ్య మృతదేహానికి పూలమాలవేసి,అంత్రక్రియ యాత్రలో మృతదేహ పాడెను మోసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కుమార్ తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ అంతటి నాగన్న, మండల అధ్యక్షులు ఆర్ కే శివశంకర్,చిన్నముద్దునూరు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ డైట్ పై డిగ్రీ విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ -బిజినేపల్లి

మండలంలోని పాలెం డిగ్రీ కళాశాలలో సమతుల ఆహారం న్యూట్రిషన్ డైట్ అనే అంశంపై సోమవారం పాలెం డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విద్యారాణి అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అగ్రికల్చర్ యూనివర్సిటీ పాలెం కే వి కే హోమ్ సైన్స్ సైంటిస్ట్ శ్యామల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కొట్ర లో పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం...

వెల్దండ : మండల పరిధిలోని కొట్ర గ్రామంలో మల కులస్తులు నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం సోమవారం వైభవంగా నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసి రాములు , నాయకులు రుక్కయ్య , జంగయ్య , చెన్నయ్య , అల్లాజి , వెంకయ్య, జంగయ్య , కృష్ణయ్య , బాలస్వామి , లక్ష్మయ్య , అశోక్ , రామస్వామి , నర్సింహ,శ్రీను, మొగులయ్య , గెలువయ్య గ్రామస్తులు , భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సీఎంఆర్ అందజేత

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన కోళ్ల చంద్రయ్య కు 35 వేల రూపాయల చెక్కును, అదేవిధంగా కేతనమోణి వెంకటయ్య కు 16,500 చెక్కును ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మెరుగైన వైద్యం కోసం మంజూరు చేయించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డీ ఆదేశాల మేర సోమవారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్ బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పోడెండ్ల కురుమయ్య, బజారు రాములు ఎర్రమోని ఈదన్న, అరిపల్లి వెంకటస్వామి, గుణమోని దానయ్య, పుట్టపాగా మధు, గడ్డికోపుల కురుమయ్య, గుణమోని లింగస్వామి, గుణమోని రామకృష్ణ, గుణమోని రాజు, గుణమోని రాముడు, చౌట రాముడు, దౌధ చిన్నకురుమయ్య కావలి వెంకటస్వామి, పాల్గొన్నారు.

గిరిజనులు అందరూ ఏకం కావాలి..

ఊరుకొండ : బంజారా జాతి హక్కుల కోసం గిరిజలు అందరూ ఏకం కావాలన రాష్ట్ర నాయకులు గిరి నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మాజీ జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపుమేరకు జడ్చర్ల నియోజకవర్గ స్థాయి గిరిజన సదస్సు కార్యక్రమానికి ఊరుకొండ మండల కేంద్రం నుండి గిరిజన నాయకులు, గిరిజనులు భారీగా తరలి వెళ్లారు. గిరిజన సదస్సుకు తరలి వెళ్ళిన వారిలో బాల్యలోక్య తండ సర్పంచ్ శ్రీను నాయక్, కరాటే బాలు నాయక్, గోవింద్ నాయక్, దేవేందర్ నాయక్, పుణ్య నాయక్, రవి నాయక్, తిరుపతి నాయక్, కిషన్ నాయక్, రాజు నాయక్, వివిధ గ్రామాల గిరిజన యువత మరియు గిరిజన మహిళలు తదితరులు ఉన్నారు.

రామచందర్ కుమార్తె నిశ్చితార్థానికి ఎమ్మెల్సీ హాజరు

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని గ్రామంలో గుడ్ల నర్వ గ్రామంలో మాజీ సర్పంచ్ దేవరకొండ రామచందర్ కుమార్తె నిశ్చితార్థానికి నాగర్ కర్నూల్ టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచికుల్ల దామోదర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో గుడ్ల నర్వ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు లేట్ల బాలస్వామి, మాజీ సర్పంచ్ మల్లికార్జున నాయక్ ,లక్ష్మీకాంతరావు, సంజీవ, నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మంగి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవద్దు

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి/ రెడ్ క్రాస్ చైర్మన్ డా.కె. సుధాకర్ లాల్

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో పాటశాల హెడ్మాస్టర్ కుర్మయ్య అధ్యక్షత జరిగిన ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా అజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ మాట్లాడుతూ...మానసిక ఒత్తిడి అధిగమించే విషయంలో, భావోద్వేగాలు నియం త్రణ లేక క్షణికావేశానికి గురై తనువు చాలిస్తున్నారు. అనారోగ్యం, ప్రేమ విఫలం, కుటుంబ సమస్యలు, చదువు, ఉద్యోగం, ఆర్థిక ఇబ్బం దులు, ఇతర కారణాలతో ఇక బతకలేమని నిర్ణ యించుకొని ఆత్మహత్యలకు కారణమవుతు న్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, క్షణి వేశంలో బలవన్మరణం ఆలోచనలు రానివ్వద్దని, ఆత్మహత్యే సమస్యకు పరిష్కారం కాదని మానసిక వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా.కృష్ణ మోహన్, రెనయ్యా, జూనియర్/యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి. కుమార్, బ్లడ్, ఆర్గాన్ డొనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు సురేశ్ బాబు, విజయ్,పాటశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మార్వోకి ఘన సన్మానం

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో గా విధులు నిర్వహించిన శైలేంద్ర కుమారు బదిలీపై అచ్చంపేటకి బదిలీ కాగా ఉప్పునుంతల తహసిల్దార్ కార్యాలయానికి నూతనంగా నియమించబడిన ఎమ్మార్వో పాండు నాయక్‌ని సోమవారం సన్మానించిన మండల రేషన్ డీలర్లు.పి కుమార స్వామి,ఎం.శంకర్, మల్లయ్య, తోళ్ల ఆనందు, గోపాలు,కల్పన తదితరులు పాల్గొన్నారు.

'అక్రమఅరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు '

పెద్దకొత్తపల్లి : శాంతియుతంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలంటూ చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి బయలుదేరుతున్న ఆశ వర్కర్లనుపోలీసులు అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని, అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని మండల పీహెచ్ సి ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు రాణి ఖండించారు. ఆమెతోపాటు అరెస్ట్ అయిన వారు రేణుక, సుకన్య బాలీశ్వరమ్మ ,మాధవి, భాగ్యమ్మ ,కరుణ లు ఉన్నారు.



వంగూరు : సిబటియు జిల్లా నాయకులు బండపల్లి శివ రాములు ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సోమవారం హైదరాబాదులోని కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళ్తున్న ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు అన్నారు. ఆయన సోమవారం వంగూరు మండలం విలేకరులతో మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు.

అచ్చంపేట రూరల్ : ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలంటూ సోమవారం నాడు చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడి ముట్టడి కార్యక్రమానికి పోలీసులు ఉదయం 5 గంటల నుంచి ఆశా వర్కర్లను అక్రమ అరెస్టులు చేయడాన్ని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు ఏ. నిర్మల తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు మంగమ్మ, నిర్మల, మణెమ్మ, శ్యామల, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



ధరూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసు కున్నారు. గతవారం కిందటం గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆయన సుప్రీంకోర్టు ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు ఆయన ఊరట ఇచ్చి స్టే ఇచ్చింది. దీంతో మండల కేంద్రంలోని వైఎస్సార్ చౌక్ లో బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, భీమ్ రెడ్డి, పుల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిన్న పాడు ఆంజనేయులు, సత్తన్న, యూత్ ప్రధాన కార్యదర్శి, సంజీవ్ స్మార్ట్, ఉపాధ్యక్షుడు జాంపల్లి భరత్ సింహారెడ్డి,సాగర్ రెడ్డి,రఘు వర్ధన్ రెడ్డి,గోపినాథ్ రెడ్డి, అల్లపాడు గౌడ్, పాంటన్న, దావీదు,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను మరోసారి పరిశీలించాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : ఓటర్ జాబితాలో డబుల్ ఓట్ల తొలగింపులో తప్పుగా డిలిట్ అయి ఉంటే వాటిని మళ్లీ ఒకసారి పరిశీలించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తహసీల్దార్‌లను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో తహసీల్దార్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటర్ల జాబితాలో ఒకే ఐడీ పై ఉన్న డబుల్ ఓటర్ల తొలగింపుపై కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల వారీగా డబుల్ ఓటర్లను తనిఖీ చేసి తప్పుగా చేసి ఉంటే మూడు ఫార్మాట్లలో ఏ విధంగా తొలగించారో తెలపాలన్నారు. ఒకవేళ అసలైన ఓటర్లు తొలగించి ఉంటే ఎక్కడ తప్పు జరిగిందో బీఎల్ఓలతో కలిసి తనిఖీ చేయాలన్నారు. అనెక్సర్ 1,2,3 ప్రకారం డిలిట్ జరిగిందా లేదా చూసుకోవాలన్నారు. ఓటర్ తొలగింపులో వారి వివరాలు మారిన పూర్తి అడ్రస్, మరణించి ఉన్నట్లయితే డెత్ సర్టిఫికెట్ తీసుకొని సబ్మిట్ చేయాలని, ఇతర ప్రాంతంలో ఎపిక్ కార్డులు ఉన్నాయా విచారించాలన్నారు. ఈ నెల 19న చివరి తేదీ ఉన్నందున పూర్తిస్థాయిలో ఓటరు జాబితా డబుల్ ఓటర్లను తనిఖీ చేసి సరి చేయాలన్నారు. బీఎల్ ఓలతో కలిసి తహసీల్దార్లు ఓటర్ జాబితా పూర్తి నివేదిక అందజేయాలన్నారు. అదేవిదంగా ధరణి కింద ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ ఉన్న దరఖాస్తులలో సర్వేయర్‌తో విచారించి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు విచారణలో అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకో వాలన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరకాస్తులను సత్వర మే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు)అపుర్వ్ చౌహాన్ , ఆర్ డీఓ చంద్రకళ, సీ సెక్షన్ సూపరింటెండెంట్ సరేష్, తహసీల్దారులు , అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిష్కరించాలి..

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లానూతన సమీకృత కాల్లెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్‌లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ సోమవారం ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. పట్టేదారు పాస్ పుస్తకంలో భూమిని నమోదు చేయాలని, పట్టాదారు పాస్ పుస్తకం రాలేదని , ఆసరా పింఛన్ లేదని తదితర సమస్యలపై దరఖాస్తులు అందాయన్నారు. రెవెన్యూ భూ సంబంధిత తదితర సమస్యలపై అన్ని శాఖలకు సంబంధించి మొత్తం (87) దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 12 ఆసరా పింఛన్‌కు సంబంధించినవి, 75 భూ సమస్యలకు సంబంధించినవి వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు. మండలం వారీగా తహసీల్దార్ల స్తాయిలో పెండింగ్ ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



జోగులాంబగద్వాలలో..



అలంపూర్‌లో..

జోగులాంబగద్వాల : అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఇటిక్యాల మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000/- చెల్లించాలని, అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ చెల్లించాలని, పనిభారం తగ్గించాలని సుదీర్ఘకాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం తాతకాలికంగా కొద్ది మేర వేతనాలు పెంచి రిటర్మెంట్ బెనిఫిట్స్ తూతూ మంత్రంగా చెల్లించడం అంగన్వాడీలను మోసం చేయడమేనని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్ గా గుర్తించాలని తదితర డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించాలని గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరొకవైపు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి అంగన్వాడీ సెంటర్లలో మూసివేసే దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 100శాతం నిధులు కేటాయిస్తే ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్‌వాడీ వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వంవెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు భువనేశ్వరి , షాహిదా బేగం, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అలంపూర్ : అంగన్‌వాడీ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి ఎమెలమ్మ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేల వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రాట్యూవిటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్‌ను టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించడం లేదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేష్, లక్ష్మీకాంతమ్మ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

అరెస్ట్ అప్రజాస్వామికం : సీఐటీయూ



అలంపూర్ : ఆశా వర్కర్లకు, సమస్యలు పరిష్కరించాలని హైదరాబాదుకు ధర్నాకు వెళ్లనున్న ఆశా వర్కర్లను సోమవారం అలంపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రజాస్వామ్య యుతంగా తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించేందుకు వెళుతున్న ఆశా వర్కర్లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు గత 20 సవత్సరలుగా కనీస వేతనం లేక వెట్టి చాకిరి చేస్తున్నారని, పనికి తగ్గ వేతనం చెల్లించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆశావర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి

- సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

ఉండవల్లి : తమ హక్కుల కోసం ఆశా వర్కర్లు శాంతియుతంగా నిరసన కార్యక్రమంలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆశా వర్కర్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని , చాలీచాలని జీతాలతో కుటుంబం గడుపుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశావర్కర్ల ను రెగ్యులరైజ్ చేసి ఏరియల్ సెలవులు మంజూరు చేయాలని, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు తదితర వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఖాసీం, వెంకట్రాముడు , మధు చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాప్ ప్రారంభం

ధరూర్ : మండలంలోని అల్లపాడు గ్రామంలో కె.టి దొడ్డి మండల బీఆర్ఎస్ నాయకులు గోపాల్ రెడ్డి నూతన హనుమాన్ ఫర్టిలైజర్ షాప్‌ను ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి , తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. షాప్ యజమాని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతిని పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్, వైస్ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్లు వీరన్న గౌడ్, సత్యానారాయణ బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, నవీన్ రెడ్డి వెంకటేష్ గౌడ్, శేఖర్‌రెడ్డి, జాంపల్లి భరతసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సోంపురం గ్రామస్తులు



ధరూర్ : మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలో జెడ్పీ చైర్ పర్సన్ సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని జెడ్పీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండలంలోని జాంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు కపట్రాల వెంకట్రాములు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పీ చైర్ పర్సన్ సరిత సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో పార్వర్ల అంజి, రాముడు, వాసు దుబ్బన్న, తాయన్న, వాసు ఆంజనేయులు, రవి, మనోజ్, రాములు, రాజేష్, గోవింద్, సవారన్న, దావిద్, పుండుకుర కృష్ణ, జాంపల్లిలో బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అన్యాయం ఓడింది - న్యాయం గెలిచింది : ఎమ్మెల్యే సతీమణి

- ప్రజాక్షేత్రంలో డీకే అరుణకు శిక్ష తప్పదు
- సుప్రీం కోర్టులో స్టే రావడం పట్ల హర్షం
- గద్వాల పట్టణంలో బాణాసంచా కాల్చి సంబురాలు



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలో పాత బస్టాండు (వైయస్సార్ విగ్రహం) దగ్గర గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి సుప్రీంకోర్టు ద్వారా స్టే రావడంతో బీఆర్ఎస్ నాయకులు , మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆధ్వర్యంలో పటాకులు కాలుస్తూ స్వీట్లు తినిపించుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో కొనసాగుతున్న సంబురాల్లో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి , ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గద్వాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి కొన్నిరోజుల క్రితం హై కోర్టు అనహర్హత వేటు వేసినా విషయం అందరికి తెలిసిందే.. అయితే గద్వాల ఎమ్మెల్యే హైకోర్టు తీర్పు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని, సుప్రీంకోర్టు సోమవారం ఎమ్మెల్యేకు అనుకూలంగా స్టే ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో గద్వాల నియోజకవర్గం అభివృద్ధి ఓర్వలేక పదవుల కోసం తహతహలాడే రాజకీయ నాయకులు ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. ప్రజలు ఇచ్చిన పదవీ, న్యాయవ్యవస్థ ఎప్పుడు కూడా న్యాయం వైపే ఉంటాయని సుప్రీంకోర్టు తీర్పుతో మరోసారి రుజువైందని అన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు ఎవరూ ఎన్ని కుట్రలు చేసిన ఫలించవని అన్నారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విజయం ఈ రోజు అప్పటి కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకుల బంగ్లా నాయకులూ దొడ్డి దారిలో అడ్డదారిలో అధికారం సొంతం చేసుకోవాలని దురుద్దేశంతో చిన్న చిన్న (సంబంధం లేని)విషయాలను చూపించి ఈ రోజు హై కోర్టులో అన్యాయమైన తీర్పు వస్తే.. సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకి వెళ్లిన మన ఎమ్మెల్యేకు ఊరట రావడం ఇది చాలా సంతోషమైన విషయం అని అన్నారు. ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో పోరాడండి కానీ దొడ్డిదారిలో వెళ్లడం కరెక్ట్ కాదన్నారు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మీద లేనిపోని నిందలు వేస్తున్నారు, ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని నిందలు వేసిన వారి ఆటలు సాగలేదు ఇక మీద కూడా సాగవు అని, రాబోయే ఎన్నికల్లో ప్రజా కురుక్షేత్రం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భారీ మెజార్టీ తో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట రాములు, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీ , బీఆర్ఎస్ట నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలని వినతి



జోగులాంబ గద్వాల : మునిసిపాలిటీలలో పనిచేయుచున్న కాంటాక్టు ,ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని గద్వాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి చైర్మన్ బీఎస్ కేశవ్‌కి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి ,మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఘటన, గద్వాల పట్టణ అధ్యక్షులు ఎం .మహేష్ , టీ. నరసింహులు , రవి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల అందజేత



గట్టు : మండలం చాగదోణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన కంప్యూటర్లు ఇతర పరికరాలను సమకూర్చి కలెక్టర్ ఛాంబర్‌లో ఎంపీపీకి అందజేశారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు నిధులను మంజూరు చేసి, కంప్యూటర్‌లను ఎంపీపీ విజయ్ కుమార్‌కి కలెక్టర్ వల్లూరు క్రాంతి. ల్యాబ్ ఏర్పాటు కొరకు సీబీఎఫ్ నిధుల నుంచి 5 కంప్యూటర్‌లను కేటాయించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చాగదోణ ప్రభుత్వ పాఠశాలను ఎంతో ఆసక్తితో అత్యంత సుందరంగా తయారుచేసిన ఎంపీపీ విజయ్ కుమార్ కృషిని గుర్తించి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు సుముఖత తెలిపారు. కంప్యూటర్ లాబ్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని జూలైలో కలెక్టర్‌ని కలిసి వినతి ఎంపీపీ పత్రం అందజేశారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ కంప్యూటర్లను అందజేశారు. దీంతో ఎంపీపీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కోసం కలెక్టర్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టదొడ్డి సర్పంచ్ సెడ్రిక్, తుమ్మలచెరువు జగదీశ్వర్ రెడ్డి,చిన్న నరసింహులు,మిట్టదొడ్డి ఆంజనేయులు, జయరాం గౌడ్, ఈ డీఎం శివ కుమార్ పాల్గొన్నారు.

సీడ్‌పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వినతి



జోగులాంబ గద్వాల : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషనల్ కమిషనర్ విజయ్ కుమార్‌ని కలిసి తెలంగాణ రైతు సంఘంగా గద్వాల ప్రాంత సీడ్ పత్తి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ గతంలో కూడా గద్వాల ప్రాంత సీడ్‌పత్తి రైతులకు జరిగిన నష్టంపై తమ దృష్టికి తీసుకువచ్చారని, త్వరలోనే మాట్లాడి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలో దాదాపు 40 నుంచి 50 వేల ఎకరాలలో సీడు విత్తన ఉత్పత్తి రైతులు పంటలు సాగు చేస్తున్నారని, దీనికి సంబంధించి ప్రభుత్వం, కంపెనీలు సరైన రీతిలో ఆ ప్రాంతంలో రైతులకు ఇబ్బందులు ఏర్పడినప్పుడు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రతి సంవత్సరం వైరస్ వల్ల రైతుల పెద్ద ఎత్తున పంటలు నష్టపోయి లక్షల్లో అప్పుల ఊబిలో కోరుకుపోతున్నారని అన్నారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన కంపెనీలను పిలిపించి మాట్లాడి సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. నడిగడ్డ ప్రాంత సీడ్‌పత్తి రైతులపై వివక్ష తగదన్నారు. తక్షణమే రైతులకు నష్ట పరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పంటలకు బీమా సౌకర్యం, ప్యాకెట్ ధర రూ.700 లు, ఎకరానికి పెట్టుబడి సాయం రెండు లక్షలు, వడ్డీ లేని రుణం కంపెనీలు రైతులతో నేరుగా అగ్రిమెంట్ చేసుకోవాలని, లేనిచో రైతాంగాన్ని సన్నద్ధం చేసి పెద్ద ఎత్తున హైదరాబాదులో నిరసన చేపడ్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మూడో శోభన్ , జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగ రెడ్డి , వీవీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి



మల్దకల్ : శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని తి మ్మప్ప స్వామి దేవా లయం , స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకోబు, మండల అధ్యక్షుడు వెంకటన్న, బీఆర్ఎస్ నాయకులునరేందర్‌మధు నాయకి, మహిళా నాయకురాలు రాధా పాల్గొన్నారు.

కాంగ్రెస్ బహిరంగ సభను జయప్రదం చేయండి

మల్దకల్ : కాంగ్రెస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దెలబండ కే. వెంకటేష్ కోరారు. సోమవారం మండలంలోని మద్దెలబండ గ్రామంలో ఓ ప్రైవేటు భవనంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న హైదరా బాదులో సాయంత్రం 4 గంటలకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పది లక్షల మంది తో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే, మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్న దృష్ట్యా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జోగు లాంబ గద్వాల జిల్లా పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే పీ వెంకటేష్, నరసింహనాయక్, హెచ్ రాజు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఘన సన్మానం



గట్టు : మండలంలోని గొర్లకొండ గ్రామానికి చెందిన సరితా రాణి ఎంబీబీఎస్ సీటు సాధించడంతో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో వారి నివాసంకు చేరుకొని సరితా రాణిని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీగా ఉన్నప్పుడు వారు గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అవకాశాలు కల్పించడంతో తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద తల్లి, తండ్రుల పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు, పైలెట్లు సాఫ్ట్వేర్లు అయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందులో భాగంగానే దేశంలోనే వేనకబడిన గట్టు మండలంలో విద్యార్థిని సరిత రాణి ఎంబీబీఎస్ సీట్ సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు బల్గేర సునంద్, సామజిక కార్యకర్త బల్గెర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 35వేల విరాళం



అయిజ : పట్టణంలో భీమ రాయిని గుడి దగ్గర గల సుంకులమ్మ దేవాలయానికి విగ్రహ దాతగా రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి విగ్రహ నిర్మాణానికి రూ.35 వేల విరాళం అందించారు. సుంకులమ్మ దేవా లయ నిర్వాహ కమిటీ సోమవారం పాత బస్టాండ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉన్న మాస్టర్ షేక్షావలి ఆచారిని కలసి గుడి ఏర్పాటుకు విగ్రహం కావాలని కోరగా వెంటనే స్పందించిన మాస్టర్ షేక్షావలి ఆచారి తక్షణమే విగ్రహ నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సాయం చేస్తానని ఒప్పుకొని చందా రాశారు. ఐజ పట్టణ సుంకులమ్మ దేవాలయ నిర్వహణ కమిటీ కోరిక మేరకు.. విగ్రహ నిర్మాణానికి రూ. 35 వేలు అందజేసినట్లు షేక్షావలాచారి తెలిపారు.



సర్పంచ్‌కు పరామర్శ

అయిజ : అయిజ మండలం కిష్టపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స నిమిత్తం కర్నూల్ జీవన్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ఆసుపత్రికి చేరుకొని ఆయన్ని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులను కోరారు. అనంతరం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి కింద సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

నవతెలంగాణ 5
నారాయణపేట
మంగళవారం 12 సెప్టెంబర్ 2023

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



నారాయణపేట టౌన్ : ఎస్ఎస్ శిక్ష కాంటాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ఎదుట చేపట్టి రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం మోకాళ్ల మీద నిలబడి నిరసన తెలిపారు. విద్యాశాఖలో ఎస్ఎస్ శిక్ష కాం టాక్టు ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలు జరిపి తమను పర్మినెంట్ చేయాలని కోరారు. లేనిచో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు.. సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

13మంది బైండోవర్



ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామానికి చెందిన 13 మందిని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సతీష్ కుమార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై గోకారి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గత పంచాయతీ ఎన్నికల్లో గొడవలు పడి కేసు నమోదయిన వారిని బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

పోలీస్ జాగిలాల భవనం ప్రారంభం



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని పత్తి బజార్ కాలనీలో పాత పోలీస్ స్టేషన్ ఓల్డ్ క్వాటర్స్ ఖాళీ స్థలంలో పోలీస్ జాగిలాల కోసం నిర్మించిన నూతన భవనాన్ని కలెక్టర్ శ్రీ హర్ష సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పోలీస్ జాగిలాలపై ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు వివరించారు. ప్రస్తుతం నారాయణపేట జిల్లా పోలీస్‌లతో పాటు మూడు జాగిలాలు ఉన్నాయని, అవి మందు గుండు సామాగ్రిని (ఎక్స్ ప్లోజీవ్) బాంబులను గుర్తించే జగిలం పేరు రూప, నార్కోటిక్ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు (గంజా,నల్లమందు ,కొకైన్, హెరైన్) గుర్తించే జాగిలం పేరు విక్కి, దొంగతనాలను గుర్తించే జాగిలం ప్రస్తుతం హైదరాబాద్ అండర్ ట్రైనింగ్‌లో ఉందని ఎస్పీ తెలిపారు. జాగిలాల ఫుడ్, అవి నిర్వర్తించే విధులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీసుల సేవలు అమోఘం అని, జిల్లా భద్రతకు జిల్లా కేంద్రంలోనే పోలీస్ జాగిలాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, రాబోయే శాసనసభ ఎలక్షన్స్, వివిధ రకాల పండగలకు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని ఎస్పీకి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. నాగేంద్రుడు, డీ.ఎస్.పీ కే సత్యనారాయణ, సీఐ లు రవి బాబు, శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐ శేఖర్ బాబు, ఎస్సై విజయ్ కుమార్, ఆర్ఎస్ఐ లు శివ శంకర్, లలిత, ఆర్మడు రిజర్వు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్
- ఆదివారం సర్వేని అడ్డుకున్న రైతులు
- తహసీల్దార్‌కు వినతి



మరికల్ : మండల కేంద్రంలో సర్వే నెంబరు 449లో పట్టాగలిగిన రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లా డుతూ 1968 సంవత్సరంలో 449 సర్వే నెంబర్లు 155 ఎకరాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు సాగు చేస్తున్నటువంటి పట్టాదా రులను, ప్రభుత్వం బలవంతంగా భూముల నుంచి ఖాళీ చేయించి స్వాధీనం చేసుకోవాలనుకోవడం అన్యాయం అన్నారు.ఈ విషయమై కోర్టు స్టేజ్ ఉన్నప్ప టికీ రెవెన్యూ అధికారులు శుక్ర ,శని, ఆదివారంలో భూమి సర్వే దారు ణ మన్నారు. ఆదివారం భూ బాధితులు సర్వేని అడ్డుకున్నారు. రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయమై కోర్టు ధిక్కరణ కింద హైకోర్టులో కేసు వేయడం జరిగిందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు భూములు జోలికి రాకుండా రైతులకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహసీల్దార్ సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకట్రా ములు (రిటైర్డ్ టీచర్) రాజమల్లేష్, మల్లయ్య , గోవర్ధన్, రఘు, లక్ష్మమ్మ, రాములు, లక్ష్మయ్య భూ సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలపై పరీక్ష : ఎంఈఓ



ఊట్కూర్ : విద్యార్థుల సమర్థులను మదింపు చేయడానికి పరీక్ష నిర్వహణ అని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. సోమవారం మండలంలోని నిడుగుర్తి గ్రామ ఎంపీయూ పీఎస్ పాఠశాలను ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చొరవతో చేపట్టిన వెలుగు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఈ 45 రోజులలో విద్యార్థులలో ఎంత మేరకు అభ్యసన సామర్ధ్యాలు సాధించారో మదింపు చేయుటకు ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరీక్షలు నిర్వహించిన వెంటనే మూల్యాంకనం పూర్తి చేసి మండల వనరుల కేంద్రానికి పంపాలని సూచించారు. ఈ పరీక్షలో స్థాయిల ఆధారంగా విద్యార్థుల అభివృద్ధికి తగిన ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి , ఉపాధ్యాయులు సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవంలో ఎమ్మెల్యే

ఊట్కూర్ : మండలంలోని ధేరునివా పులుమామిడి గ్రామంలో సోమవారం జరిగిన రామలింగేశ్వరస్వామి రథోత్సవంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా నీలకంటేశ్వరస్వామి ఉత్సవాలు

నారాయణపేటటౌన్ : నారాయణపేట పట్టణంలోని బహార్ పేట వీధిలో వెలసిన నీలకంటేశ్వరస్వామి ఆలయ ఉత్స వాలను కురిహిన శెట్టి జాంద్ర సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో చివరి సోమవారం నీలకంటేశ్వర స్వామి ఉత్సవాలను ప్రతి సంవత్సరం మాది రిగా ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొ న్నారు. భక్తులు స్వామి వారికి తీపి వంటలను నైవేద్యంగా సమర్పించారు. ఉదయం నంది కాటికలతో పురవీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరి, సాయంత్రం స్వామివారి పల్లకీసేవ నిర్వహించారు.



నియోజవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఊట్కూర్ : సీఎం కేసీఆర్ సారథ్యంలో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు . సోమవారం మండలంలోని పులిమామిడిలో రైతు వేదిక భవనం నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే సీసీ రోడ్డు ప్రారంభం, ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కర్రెమ్మ అవ్వ దేవాలయంకు మైక్ సెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా అందులో భాగంగానే నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయన్నారు.సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం అనేక రకాల సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్ర మాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ప్రణాళిక బద్ధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తను పనిచేయడం జరుగుతుందన్నారు. నియోజవర్గానికి అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనా రాయణ రెడ్డి , వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్, సర్పంచ్ సూరయ్య గౌడ్ , బీఆర్ఎస్ మండల నాయకులు లక్ష్మారెడ్డి , పులిమామిడి గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి : సీఐటీయూ


మాగనూర్‌లో..

మాగనూర్ : ఆశాకార్యకర్తలకు కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ పుంజ నూర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమ వారం ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18000 చెల్లించాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించగా అకారణంగా పోలీసులు అడ్డగించి పోలీస్ స్టేషన్లకు తరలించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ మాట్లా డుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారితోషికం పేరుతో ప్రభుత్వం ఆశా కార్యకర్తలను శ్రమ దోపిడీకి గురిచే స్తుందని ఆరోపించారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపా డారని తెలిపారు. పారితోషికంతో సంబంధం లేని పనులను అప్పచెప్పొద్దని అన్నారు. అదే వి ధంగా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత అమలు చేయాలని, పని భారం తగ్గిం చాలని, కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక కోడ్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యరంగాన్ని ప్రైవేటు పరం చేయ వద్దని, ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలని వైద్యాన్ని వ్యాపారంగా మార్చొద్దని అన్నారు. ఆశాలకు రిటర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యా లు కల్పించాలన్నారు. అక్రమ అరెస్టులు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్నమ్మ , శరణమ్మ , తిమ్మవా , అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అరెస్ట్ చేయడం తగదు..

మరికల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడం తగదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ఆశా కార్యకర్త సంఘం నాయకురాలు శశికళలు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ హైదరాబాదులో చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను మరికల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీ వివిధ గ్రామాల్లో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత రెండు నెలల నుంచి చేపట్టిన ఆందోళనలో భాగంగా సోమవారం హైదరాబాదులో

నిర్వహించిన మహాసభ, ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రతినెల రూ. 18 ,500 వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా ఆశా కార్యక ర్తలను గుర్తించాలని, ఆశా కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. పైన పేర్కొన్న డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో దశల వారీగా ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.


మరికల్‌లో..

నిరుపేదలందరికీ దళిత బంధు ఇవ్వాలి

- సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా మండల కార్యదర్శి బీ.నరసింహ

నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని అప్పరెడ్డిపల్లి గ్రామంలో నిరుపేదలైన దళితులకు దళిత బంధు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులకు దళిత బంధు ఇస్తున్నారని, నిరుపే దలైన దళితులను గుర్తించి గ్రామసభ ద్వారా అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ మండల కార్యదర్శి బీ.నరసింహ, ఆ పార్టీ డివిజన్ నాయకులు ప్రశాంత్ కోరారు. సోమవారం సీపీఐ (ఎంఎల్)ప్రజా పంథా పార్టీ అప్పిడిపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట కలెక్టర్ కార్యాలయ ఏవో నర్సింగ రావుకు వివిధ డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో దళిత బంధు పథకానికి అర్హులైన దళితులను ఎంపిక చేయడం లేదని అన్నారు. ఎమ్మెల్యే అనుచరులకు, సిఫారస్ చేసిన వ్యక్తులకు మాత్రమే దళిత బంధు మంజూరు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములు కలిగిన వారిని ఎంపిక చేస్తున్నారు. పథకం పక్క దారి పడుతున్నదని అన్నారు. అనర్హులకు దళిత బంధు ఇస్తుండటంతో దళిత పేదలు నష్టపోతున్నారని అన్నారు. దళిత బంధు పథకాన్ని గ్రామసభల ద్వారా ఎంపిక చేసి అర్హులైన వారిని ఎంపికచేయాలని కోరారు. నిజమైన దళిత పేదలు లబ్ది పొందాలంటే గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి చర్చించిన తరువాతనే ఎంపిక చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి వై. సాయిలు, పార్టీ నాయకులు శ్రీకాంత్, హనుమంతు, రాములు, నగేష్, రమేష్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్య సాధనకు పోరాడాలి : పీడీఎస్‌యూ



నారాయణపేటటౌన్ : శాస్త్రీయ విద్య సాధనకు పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పీ. రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎన్. ఆజాద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ పీడీఎస్‌యూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయాలని, అసమాన తలులేని విద్యా విధానం అమలు చేయాలని, శాస్త్రీయ విద్య సాధనకై పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పీ.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎన్.ఆజాద్ అన్నారు. దేశంలో, రాష్ట్రంలో విద్యా అందరికీ సమానంగా అందే పరిస్థితి లేదని, అనేక అసమానతలతో, ఆశాస్త్రీయంగా ఉన్నదని, కార్పొరేట్ విద్య, ప్రైవేట్ విద్య, ప్రభుత్వ విద్య అని మూడు రకాల విద్యా విధానం కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సంపన్నులు కార్పొరేట్ విద్య, మధ్యరగతి వారు ప్రైవేటు విద్య పేదలు, బడుగు బలహీన వర్గాలు ప్రభుత్వ విద్యను అభ్యసిస్తు న్నారన్నారు. పేదలు చదివే ప్రభుత్వ విద్య అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నదని వాపోయారు. కేంద్రచ, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు.విద్యని వ్యాపారం చేయకుండా అందరికీ ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వలదని, నేటి ప్రభుత్వాలు ఆ బాధ్యత నుంచి తప్పుకొని కార్పొరేట్ శక్తులకు విద్యను అప్పగించే కుట్రలు పన్నుతున్నాయన్నారు. దీంతో లక్షలాదిమంది పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను శాశ్వతంగా చదువులకు దూరం చేసే కుట్రను ఉద్దేశపూర్వకంగానే జరుగుతున్నదని అన్నారు. సమానమైన విద్య విధానాన్ని ప్రభుత్వాలు అమలు చేయడమే ఏకైక మార్గమని అన్నారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షులు భాస్కర్, బాలు హన్మంతు, జిల్లా సహాయ కార్యదర్శిలు గౌస్, వెంకటేష్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, విజయ్, మల్లేష్ , కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలి : సీఐటీయూ



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట సోమవారం నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. నారాయణపేట ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, సెంటర్లని మూసేసి తమ హక్కుల సాధన కోసం నిరవధిక సమ్మెను చేపట్టారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని అన్నారు. చివరి జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలపై అధికారు ల వేధింపులు ఆపాలని అన్నారు.అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఈ ధర్నాకు వచ్చి విజయవంతం చేశారని అన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, శారద, నిర్మల, అర్చనలతో పాటూ 60 మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

నేడ ఓబులాపూర్‌కు ఎమ్మెల్యే రాక

మాగనూర్ : మాగనూరు మండలం ఓబులాపూర్ గ్రామానికి మంగళ వారం ఉదయం 10:30 గంటలకు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విచ్చేస్తున్నట్లు సర్పంచ్ జీ.నారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓబులాపూర్‌లో నూతన గ్రామపంచాయతీ భవనం, స్మశాన వాటిక, వాటర్‌ట్యాంక్‌లను ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించడం జరుగుతు ందని పేర్కొన్నారు. ఓబులాపూర్ గ్రామ పెద్దలు ,యువకులు, అధికా రులు, ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలి

- జలసాధన సమితి కో కన్వీనర్ హెచ్. నరసింహ



ఊట్కూర్ : నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని జల సాధన సమితి కో కన్వీనర్ నరసింహ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరందించాలని మే 23,2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ జారీ చేసిన జీవో 69 నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంపై రాష్ట్ర మంత్రి హరీష్ రావు మక్తల్ పర్యటన సందర్భగా ఆయన మాట్లాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. .పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా నారాయణ పేట జిల్లా రైతులకు చివరి ఆయకట్టు అవుతుందని, సాగు, తాగునీరు వచ్చే అవకాశం లేదని పేర్కొన్నారు . కృష్ణానది కూత వేటు దూరంలో ఉన్న సాగునీరు లేక జిల్లా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 75 శాతం రైతులు వ్యవసాయం వర్షాలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వర్షాలు సకాలంలో కురియక విత్తనాలు విత్తినప్పటి నుంచి పంట చేతికొచ్చే వరకు రైతులు దినదిన గండంగా గడుపుతున్నారని పేర్కొన్నారు . అతివృష్టి, అనావృష్టితో పెట్టిన పెట్టుబడులు సైతం రాక అప్పుల పాలవుతున్నారని వాపోయారు. ప్రభుత్వం ఆలోచించి నారాయణ పేట కాలువకు అయ్యే ఖర్చు నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంకు పెడితే ఈ జీవో ద్వారా వచ్చే కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులతో శాశ్వతంగా నారాయణపేట జిల్లా రైతులకు సాగునీటి కష్టాలు తీరుతాయన్నారు. జిల్లా రైతులకు శాశ్వతంగా సాగునీటి కష్టాలు తీర్చవచ్చు అని అభిప్రాయపడ్డారు.

క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం



మాగనూర్: తెలంగాణ రాష్ట్ర హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపికైన ప్రాథమిక పాఠశాల మాగనూరు ఐదో తరగతి విద్యార్థి ఉపేంద్ర వెళుతున్న సందర్భంగా సోమవారం మాగనూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్ అధ్యక్షత వహించగా నారాయణపేట జిల్లా షఉటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటీ బీ.గోపాలం ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపేంద్రను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలో ఉపేంద్ర ప్రథమ స్థానం సంపాదించి మాగనూరు పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెంచారని, మునుముందు చదువులో క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం, సమాజంలో గౌరవం, బంగారు భవిష్యత్ ఉంటుందని అన్నారు. .క్రీడల్లో రాణిస్తే రెండు శాతం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. క్రీడా పాఠశాలకు వెళ్తున్న పేద విద్యార్థి ఉపేంద్రకు పాఠశాల తరుపున రూ. 5000 నగదు, బీ.గోపాలం రూ. 1000ల నగదు క్రీడాకారునికి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలకి ఎంపికైన ఉపేందర్‌ను పాఠశాల హెచ్ఎం. శివరాజ్ , విద్యా కమిటీ చైర్మన్ నరేష్, ఉపాధ్యాయులు బీ. దీప, స్వప్న , విశాలాక్షి ,శశిరేఖ , పీఈటీ అంబ్రేష్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి నరసింహులు తోటి విద్యార్థులు పాల్గొన్నారు.